# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY

కామారెడ్డి
సంపుటి: 3 సంచిక: 7

ఆదివారం,
ఆగస్టు 25, 2024


పేజీలు: 08
వెల: రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI


# కల్లు.. గొల్లు!

## కాటేస్తున్న కల్తీకల్లు!

సహజసిద్ధమైన తాటి, ఈత చెట్ల నుంచి తీసే స్వచ్ఛమైన కల్లుకు బదులుగా నిషేధిత మత్తు పదార్థాలతో తయారు చేసిన కల్తీ కల్లు కష్టజీవులను కాటేస్తోంది, ఏళ్ల తరబడి కృత్రిమ కల్లు తాగుతున్న వారంతా ఎముకలు గూడులా, జీవచ్ఛవంలా తయారవుతున్నారు. క్లోరోఫాం, అల్ప్రాజోలం.. డైజోఫాం.. ఇప్పుడు జిల్లాలో చాలమందిని వణికిస్తున్న డ్రగ్ ఇది.. మామూలు మనుషులను కూడా సైకోలుగా మార్చే శక్తి దీనికుంది. ఇప్పుడు వందలాది కుటుంబాలకు శాపంగా మారింది. మనుషులను నిద్రపుచ్చడానికి పనికి వచ్చే ఈ కల్తీకల్లు ఇప్పుడు ఎన్నో జీవితాలను నాశనం చేస్తోంది. కృత్రిమ కల్లు తయారు చేస్తూ అక్రమ వ్యాపారం నిర్వహిస్తున్న మాఫియాల పాపం ఇది. మోతాదుకు మించి కల్లులో కలపడం వల్ల ఆ కల్లుకు అలవాడు పడిన వారు పూర్తిగా బానిసలైపోతున్నారు. ఇటీవల జిల్లాలో జరిగిన ఘటనలే ఇందుకు సాక్ష్యం.



- మూడేళ్ల కిందట ఎర్రవల్లి, మమ్మదాన్‌పల్లి, నారాయణపూర్ గ్రామాల్లో 200 మందికి పైగా అస్వస్థత
- తాజాగా పీరంపల్లిలో కల్తీ కల్లు పంజా
- ఒకరు మృతి, నలుగురికి కిడ్నీలపై ప్రభావం..
- ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులు
- జిల్లాలో అనుమతులు లేని కల్లు దుకాణాలేఎక్కువ
- గ్రామాల్లో విచ్చలవిడిగా విక్రయాలు...
- కోట్లల్లో కల్లు వ్యాపారం..
- మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు

సహజసిద్ధమైన తాటి, ఈత చెట్ల నుంచి తీసే స్వచ్ఛమైన కల్లుకు బదులుగా నిషేధిత మత్తు పదార్థాలతో తయారు చేసిన కల్తీ కల్లు కష్టజీవులను కాటేస్తోంది, ఏళ్ల తరబడి కృత్రిమ కల్లు తాగుతున్న వారంతా ఎముకలు గూడులా, జీవచ్ఛవంలా తయారవుతున్నారు. క్లోరోఫాం, అల్ప్రాజోలం.. డైజోఫాం.. ఇప్పుడు జిల్లాలో చాలమందిని వణికిస్తున్న డ్రగ్ ఇది.. మామూలు మనుషులను కూడా సైకోలుగా మార్చే శక్తి దీనికుంది. ఇప్పుడు వందలాది కుటుంబాలకు శాపంగా మారింది.

# ఫార్మాసిటీ రద్దుపై చిత్తశుద్ధి కరువు

- భూములు మావి.. కంపెనీలు కందుకూరు మండలానికా?
- ఫార్మాసిటీ రద్దు కాదు : బీఆర్ఎస
- రైతులకు హక్కులు కల్పించాలి : శ్రీకాంత్‌నాయక్, కుర్మిద్ద తండా
- ఫార్మాసిటీని రద్దుచేయాలి : మహిపాల్‌రెడ్డి, నానక్‌నగర్



## వచ్చేస్తున్నది.. దేశపు తొలి వందేభారత్ స్లీపర్ పట్టాలెక్కేది



వందేభారత్ సిరీస్‌లో రైళ్లు ఇప్పటికే సూపర్ సక్సెస్ అయ్యాయి. ఈ క్రమంలోనూ మూడో విడతలో స్లీపర్ కోచ్‌లతో కూడిన రైలు పట్టాలెక్కేందుకు సర్వం సిద్ధమైంది. 2019లో తొలిసారి వందేభారత్ చైర్ కార్ ట్రైన్‌ను ప్రారంభించారు. అనంతరం గుజరాత్‌లో వందే మెట్రో కూడా సిద్ధమవుతున్నది. ఈ క్రమంలో ఇప్పుడు స్లీపర్ కోచ్‌లపై రైల్వే శాఖ దృష్టిసారించింది.

# పదవుల కసరత్తు కొలిక్కి!

- రెండు మూడు రోజుల్లో పీసీసీ అధ్యక్షుడి పేరు ఖరారు.
- అడ్లూరి లక్ష్మణ్, మహేశ్ గౌడ్, బలరాంనాయక్లలో ఒకరికి ఛాన్స్
- పీసీసీ అయ్యాక.. మంత్రివర్గ విస్తరణపైనా నిర్ణయం
- దిల్లీ పెద్దలతో రేవంత్, భట్టి, ఉత్తమ్ సమాలోచనలు



దిల్లీ: పీసీసీ నూతన అధ్యక్షుడి నియామకం, రాష్ట్ర మంత్రివర్గ విస్తరణపై కసరత్తును కొలిక్కి తెచ్చేందుకు కాంగ్రెస్ అధిష్టానం ప్రయత్నిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర నాయకత్వం శుక్రవారం ఢిల్లీలో పార్టీ పెద్దలతో సమాలోచనలు జరిపింది. మధ్యాహ్నం ఇక్కడి ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోకసభలో ప్రతిపక్ష నేత రాహుల్గాంధీ, పార్టీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, తెలంగాణ వ్యవహారాల ఇన్చార్జి దీపా దాసమున్షీలతో సీఎం రేవంత్రెడ్డి, ఉపముఖ్యమంత్రి ముల్లు భట్టి విక్రమార్క మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి సుమారు గంటకుపైగా సమావేశమై చర్చించారు.

## ప్రభుత్వ వ్యవస్థకు దూరంగా 90 శాతం దేశ జనాభా



కులగణనపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి గళం విప్పారు. దేశ జనాభాలో 90 శాతం మంది ఇప్పటికీ వ్యవస్థకు దూరంగా మిగిలిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి తగిన స్థాయిలో భాగస్వామ్యం లభించాలంటే కులగణన తప్పనిసరని అన్నారు. దేశంలోని పారిశ్రామికవేత్తల్లో ఎస్సీ, ఎస్టీ, గిరిజన కమ్యూనిటీలకు ప్రాతినిధ్యం కొరవడిందని పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో శనివారం జరిగిన 'సంవిధాన్ సమ్మాన్ సమ్మేళన్'లో రాహుల్ గాంధీ ప్రసంగిస్తూ, ప్రభుత్వ పాలనా వ్యవస్థకు దూరంగా ఉండిపోయిన 90 శాతం మంది ప్రజలకు తగిన నైపుణ్యం, ప్రతిభ ఉన్నప్పటికీ వారికి పాలనా వ్యవస్థలో భాగస్వాములయ్యే అవకాశం రావడం లేదన్నారు. అందువల్లే తాము కులగణన చేపట్టాలని బలంగా చెబుతున్నామని తెలిపారు.

## తప్పంతా కేటీఆర్ దే



తెలంగాణ కెరటం స్టేట్ బ్యూరో ఆగస్టు 24: మున్సిపల్ మంత్రిగా పదేళ్ల పాటు చేసిన పాపాల ప్రతిఫలమే ఈరోజు హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో వెలుగు చూస్తున్న అక్రమ కట్టడాలని బీజేపీ ఎంపీ రఘునందన రావు పేర్కొన్నారు. ఎన్ కన్వెన్షన్ కూలగొట్టాలని హైకోర్టు 2014లో ఉత్తర్వుల ఇచ్చునా మున్సిపల్ మంత్రిగా ఉన్న కేటీఆర్ పట్టించుకోలేదన్నారు. శనివారం ఆయన హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడారు. నగరంలో ఎన్నిచెరువులు దురాక్రమణకు గురయ్యాయో కేటీఆర్ కు తెలుసునన్నారు.అయినా పట్టించుకోకుండా అక్రమార్కుల కొమ్ముకాశారన్నారు.

# గంజాయిపై ఉక్కుపాదం

- నిరంతర నిఘా.. పట్టుబడితే వెంటనే అరెస్టు
- రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు
- శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై దృష్టి
- వినాయక చవితి ఉత్సవాలకు పక్కా ప్రణాళిక
- వ్యాపార కూడళ్లలో సీసీ కెమెరాలతో పర్యవేక్షణ
- జిల్లా నేర సమీక్ష సమావేశంలో ఎస్పీ గంగాధరరావు



మచిలీపట్నం, ఆగస్టు 24 : జిల్లాలో గంజాయి విక్రయాలపై నిరంతర నిఘా ఉంచి, ఉక్కుపాదం మోపుతామని ఎస్పీ ఆర్.గంగాధరరావు స్పష్టం చేశారు. స్థానిక ఎస్పీ కార్యాలయంలో శనివారం నేర సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి రవాణా చేస్తున్న, విక్రయాలు జరుపుతున్న వారిపై పటిష్ట నిఘా ఉంచుతామన్నారు. ఎక్కడి నుంచి సరుకు తెస్తున్నారు, ఎలా తరలిస్తున్నారు, విక్రయాలు ఎలా చేస్తున్నారు తదితర అంశాలపై పూర్తిస్థాయి నిఘా ఉంచుతామన్నారు. గంజాయి విక్రయాలు జరుపుతున్న వారిని ఉపేక్షించకుండా వెంటనే అరెస్టు చేయాలని పోలీసులకు సూచించారు. పోలీసు అధికారులు వారి పరిధిలో జరిగే ప్రతి అంశాన్నీ నిశితంగా పరిశీలించాలని సూచించారు.

# కోహెడ పోలీస్ స్టేషన్ కు నూతన ఎస్ఐ

**– ఎస్సైగా పదవీ బాధ్యతలు చేపట్టిన పి. అభిలాష్**



తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి కోహెడ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా పి. అభిలాష్ పదవీ బాధ్యతలు చేపట్టిన తదానంతరం ఈరోజు మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ని కలసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా మేడమ్ గారు అభినందించి శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. నూతన చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి దరఖాస్తుపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల రక్షణకు పెద్దపీట వేయాలని తెలిపారు. నేను సైతం కార్యక్రమం ద్వారా గ్రామాలలో పనిచేయని సీసీ కెమెరాలు గ్రామస్తులు మరియు వ్యాపారస్తులతో కలసి వెంటనే రిపేర్ చేయించాలని సూచించారు. మరియు గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

## ఉపాధ్యాయులంటే భయము భక్తి ఉండాలి

**– సిద్దిపేట రూరల్ సీఐ శ్రీనులి**
**– గోనెపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి అవగాహనలి**
**– కుటుంబ సమస్యలను చదువుతో ముడి పెట్టవద్దులి**
**– అవసరమైన మేరకు మాత్రమే సోషల్ మీడియా ఉపయోగించాలిలి**
**– గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దులి**
**– నూతన చట్టాలు మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందిలి**




తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి ఈ సందర్భంగా సిద్దిపేట రూరల్ సిఐ శ్రీను మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా ఈరోజు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థి దశ చాలా కీలకం మీ దశను మీరే మార్చుకునే అవకాశం మీ చేతుల్లో ఉంటుంది. ఇష్టపడి చదివి ఉన్నత స్థానానికి వెళ్లాలి, సమయము దొరికినప్పుడల్లా మంచి మంచి మహానుభావుల చరిత్ర చదువుతూ ఉండాలి, కుటుంబంలో ఒక మహిళా చదువుకుంటే ఆ కుటుంబం మొత్తం బాగుపడుతుంది. ఈ రోజులలో మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారు, జన్మనిచ్చిన తల్లిదండ్రులను విద్య నేర్పిన గురువులను గౌరవిస్తూ ఉండాలి. తలదించుకొని చదివి తలెత్తుకుని బతకాలి, సోషల్ మీడియా వాట్సప్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్, వాట్సప్ స్టేటస్ లలో,మీకు మీ కుటుంబానికి సంబంధించిన ఫోటోలు పెట్టి ఇబ్బందులకు గురికావద్దు. అవసరం మేరకే సోషల్ మీడియాను వాడుకోవాలి, ప్రతి విద్యార్థికి చదువు చాలా ముఖ్యం, ఎవరికన్నా ఏదైనా జరిగితే మనకెందుకులే అని నిర్లక్ష్యం నిర్లక్ష్యం చేయకుండా పోలీసులకు ఫిర్యాదు చేయాలి, ఉన్నతంగా చదువుకుని పై స్థాయికి వెళ్ళాలి, ఒక మనిషికి రూపం ముఖ్యం కాదు గుణము వ్యక్తిత్వం చాలా ముఖ్యం, ఇష్టపడి చదివి మంచి ర్యాంకు సాధించాలి, కుటుంబ సమస్యలను చదువుతూ ముడి పెట్టవద్దు, ఉపాధ్యాయులు గురువులు అంటే భయం భక్తి ఉన్నవారు జీవితంలో వారు అనుకున్న గోల్డ్ సాధిస్తారు. ఉపాధ్యాయులు చెప్పింది శ్రద్ధగా వినడం చాలా ముఖ్యం, సైబర్ నేరాలు మన తప్పిదాల వల్లే జరుగుతున్నాయి గుర్తుతెలియని వ్యక్తులు పంపించే లింకులు ఓపెన్ చేయవద్దు, మీరు కానీ మీకు తెలిసిన వారు కానీ, మీ బంధువులు కానీ, ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే జాతీయ సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, ఫోక్సో చట్టాలు మరియు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట షీ టీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ తిరుపతి, అధ్యాపకులు, సిద్దిపేట షీటీమ్ బృందం కిషన్, ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుళ్లు మమత, వీణకుమారి, కానిస్టేబుళ్లు ప్రవీణ్, లక్ష్మీనారాయణ. మరియు తదితరులు పాల్గొన్నారు.

## రామాయంపేట పట్టణంలో వాసవి మాత వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు.

**– వాసవి మాత దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే.**





తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 24: మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని వాసవి మాత వార్షికోత్సవ కార్యక్రమానికి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసం సందర్భంగా పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజా కార్యక్రమాల అనంతరం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం వద్ద వార్షికోత్సవాలలో భాగంగా ఎమ్మెల్యే మైనంపల్లి నిర్వహించడం పాల్గొన్నారు. అనంతరం పూజలు నిర్వహించారు.

## దంతేపల్లి తండాకు చెందిన తల్లిదండ్రులను కోల్పోయి అనాధలుగా మారారు.

**– అనాధ పిల్లలను ఎవరైనా దాతలు ఆదుకోవాలని పిల్లలు బోరున ఏడ్చారు.**




తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 24: మెదక్ జిల్లా రామయంపేట మండలం దంతెపల్లి తాండకు చెందిన ఇద్దరు పిల్లలు,తమ తల్లిదండ్రులను కోల్పోయి అనాధలుగాఉండిపోయారు.మూడు సంవత్సరాల క్రితం కరోనాతో తండ్రి కీ"శే"సబావత్ ఫకీర మరణించగా,ఈ నెల16వ తేదిన తల్లి కీ"శే"సబావత్ అంజి అనారోగ్యం కారణంగా మరణించడం జరిగింది. పెదరికంలో తల్లీదండ్రులు మరణించడంతో దిక్కుతొచని స్థితిలో పిల్లలిద్దరూ అనాధలైనారు.సరైన ఇల్లు లేదు.అలనాపాలన చూసుకునే దిక్కులేదు.వీరినీ ఆదుకోవాలని పిల్లలు స్వయంగా దాతలను కోరుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనాధ పిల్లలను ఆదుకొని ఉండడానికి ఓ ఇల్లు మంజూరు చేయాలని తాండవాసులు కోరుతున్నారు.

## కలెక్టర్లకు సీఎస్ కీలక ఆదేశాలు.. నెలకోసారి ప్రభుత్వ హాస్టల్లలో నిద్ర చేయాలి



తెలంగాణ కెరటం స్టేట్ బ్యూరో ఆగస్టు 24: జిల్లా కలెక్టర్లు తమ పరిధిలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్లల్లో తనిఖీ చేయాలి. నెలకు ఒకసారి కలెక్టర్లు రెసిడెన్షియల్స్, హాస్టల్స్లో నిద్రచేయాలి. స్కూల్స్, హాస్టల్స్ తనిఖీల్లో తీసుకున్న చర్యలను డైరీలో రాయాలి. రాత్రి హాస్టళ్లలో కలెక్టర్లు బస చేసి పరిస్థితులు తెలుసుకోవాలని సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీచేసింది.

## మధుర గార్డెన్ లో వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 24: మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని మధుర గార్డెన్స్ లో శనివారం నిజాంపేట మండలం నార్లాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త వివాహంకు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్. మైనంపల్లి రోహిత్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## మెదక్ మండల బిజెపి అధ్యక్షుడు ప్రభాకర్ తల్లి ఆకస్మికంగా మరణం.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 24: మెదక్ మండల బిజెపి అధ్యక్షుడు ప్రభాకర్ తల్లి ఆకస్మిక మరణించగా విషయం తెలుసుకుని ఇంటికి వెళ్లి పరామర్శించిన మెదక్ బిజెపి నియోజక వర్గం ఇన్చార్జి పంజ. విజయ్ కుమార్,సీనియర్ నాయకుడు సుధాకర్ రెడ్డి, రామాయంపేట్ మండల అధ్యక్షుడు దయానంద రెడ్డి, ప్రధాన కార్యదర్శి నవీన్ గౌడ్, శంకర్ గౌడ్,కార్తీక్ లు ఉన్నారు.

## సీజన్ వ్యాధులను అరికట్టేందుకు దోమల నివారణకు బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్న మున్సిపల్ సిబ్బంది.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 24): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణం లోని ఇంద్ర నగర్ కాలనీలో వర్షం నీటి నిల్వ వలన అలాగే మురికి కాలువలలో వాటర్ నిల్వ ఉన్నందున, దోమలు అలాగే సీజన్ వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయని, అచ్చంపేట మున్సిపల్ కమిషనర్ కి తెలపగా శనివారం స్పందించిన కమిషనర్ వెంటనే వచ్చి బ్లీచింగ్ పౌడర్ శాండేజెన్స్ చేసి విపరీతంగా పెరిగినచెట్లను కూడా తొలగించుతానని కాలనీవాసులు వాసులకు ఇచ్చారు. అలాగే వీధిలైట్ల గురించి కూడా కమిషనర్ దృష్టికి తెగ వీధిలైట్లను కూడా ప్రాబ్లం లేకుండా చేస్తానని కూడా మాట ఇచ్చారు ఈ సందర్భంగా కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్ కి తెలియజేశారు. మున్సిపల్ కమిషనర్ వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్సీ సెల్ కమిటీ టౌన్ అధ్యక్షుడు తూర్పాటి ముత్యాలు తదితరులు ఉన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించిన గిరిజన ప్రజలు.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 24: మెదక్ జిల్లా రామాయంపేట మండలం కిషన్ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు ఘనంగా వేడుకలు, సమావేశం నిర్వహించారు. ఇటీవల సాధారణ పది నెలల్లో భాగంగా ఇతర పాఠశాలలకు వెళ్లిన ఉపాధ్యాయులను స్థానిక యువకులు, విద్యార్థులు వారిని ఘనంగా సన్మానించారు.గత కొన్ని సంవత్సరాలుగా తమ తండాలో ఉపాధ్యాయులు అందించిన సేవలను కొనియాడారు. నూతనంగా బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులను సన్మానించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మూడవత్ రవి, వసంత్, లిబియా నాయక్,మోహన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## కోమటిపల్లి గ్రామంతో పాటు గిరిజన తండాను గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు వినతి పత్రం అందజేశారు.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 24: కోమటిపల్లి గ్రామం,గిరిజన తండాను కలిపి గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు కి కోమటిపల్లి గ్రామ పంచాయతీగా ఏర్పాటుచేయాలని,కోమటిపల్లి,గ్రామ ప్రజలు విన్నవించుకున్నారు. అలాగే కోమటిపల్లి గ్రామం తో పాటు కోమటిపల్లి గిరిజన తండాను కలిపి గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు వినతి పత్రం అందజేశారు.

## సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్

**– ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్లి**
**– 82 కేసులు నమోదు**
**– మైనర్ డ్రైవింగ్ నెంబరు ప్లేట్లులేని వాహనాలపై, మరియు నెంబర్ ప్లేట్ సరిగా లేని వాహనాలపై, త్రిబుల్ రైడింగ్, లపై ఈరోజు సిద్దిపేట ఓల్డ్ బస్టాండ్ వద్ద, ముస్తాబాద్ చౌరస్తాలో స్పెషల్ డ్రైవ్**
**– రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే తనిఖీలు**
**– ఒక రోడ్డు ప్రమాదంతో ఆ కుటుంబం అంతా చిన్నాభిన్నమవుతుందిలి**
**– మరణం లేని కారణం ఒక్క రోడ్డు ప్రమాదం మాత్రమేలి**
**– మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలిలి**
**– నాలుగు చక్రాల వాహనదారులు తప్పకుండా సీట్ బెల్ట్ పెట్టుకోవాలిలి**





తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ఈరోజు సిద్దిపేట పట్టణంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందని. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా వాహన తనిఖీలలో 11 రకాల ట్రాఫిక్ వైలేషన్ చేసిన వాహనదారులపై 82 కేసులు నమోదు చేయడం జరిగింది.నమోదు చేసిన కేసుల వివరాలు విత్తౌట్ డ్రైవింగ్ లైసెన్స్ /36
విత్తౌట్ డాక్యుమెంట్స్ /13 ఇరెగ్యులర్ నెంబర్ ప్లేట్స్/ మరియు నెంబర్ ప్లేట్ లేకుండా 22 విత్తౌట్ ఇన్సూరెన్స్ / 05 త్రిబుల్ రైడింగ్/02 మైనర్ డ్రైవింగ్ /02 విత్తౌట్ రిజిస్ట్రేషన్ /01 రాంగ్ సైడ్ డ్రైవింగ్/01 తల్లిదండ్రులు వాహన యజమానులు సరదాల గురించి పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగితే కుటుంబం మొత్తం దుఃఖసాగరంలో మునిగిపోతుందని తెలిపారు.సరదా ఎప్పుడు కూడా విషాదంగా మిగల వద్దన్నారు. ప్రతి వాహనదారుడు రవాణా శాఖ ఉత్తర్వుల మేరకు నెంబర్ ప్లేట్ వాహనాలకు బిగించుకోవాలి, తరచుగా నెంబరు ప్లేట్ లేని వాహనాల చోదకులు వేగంగా నడుపుతూ తోటి వాహదారులను, పాదాచారులను, భయభ్రాంతులకు గురిచేస్తున్నందున నంబరు ప్లేట్లులేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించామని తెలిపారు, మరియు మోటార్ సైకిల్ వాహనదారుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, నెంబర్ ప్లేట్ లేని వాహనదారులు అజాగ్రత్తగా, అతివేగంగా వాహనాలు నడుపుతునందున్న ప్రమాదం జరిగే అవకాశం ఉందని, నెంబర్ ప్లేట్ నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. మోటార్ సైకిల్ పై ముగ్గురు ప్రయాణించ వద్దని, వాహనం నడిపే ప్రతి వ్యక్తి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరూ వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్స్ వెంబడి ఉంచుకోవాలని త్రిబుల్ రైడింగ్, మరియు రాష్ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. మరియు మోటార్ సైకిల్ వాహన చోదకులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని హెల్మెట్ బరువుగా కాకుండా బాధ్యతగా భావించాలని, హెల్మెట్ మా శాసనం కాదు మీ సంక్షేమం, హెల్మెట్ ఒక వస్తువు కాదు ప్రాణాన్ని కాపాడే ఆయుధం, రోడ్ చిన్నదైనా పెద్దదైన, పడితే ప్రమాదమే ఆదమరిస్తే విషాదమైన ఎక్కడైనా ఎప్పుడైనా చిన్నవారైన పెద్దవారైనా ప్రమాదం పొంచి ఉన్నదని ఎవరికెరుక అందుకే ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు ప్రజలందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు. నెంబర్ సరిగ్గా లేని వాహనాల పై కొంతమంది నేరస్తులు బండ్లపైన వచ్చి దొంగతనాలు చేయడం, మరియు చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తరచుగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ గోపాల్ రెడ్డి, ఏఎస్ఐలు ఉమేష్, సదాశివరావు మరియు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## రామాయంపేట మంజీరా పాఠశాలలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

**– విద్యార్థులు పలు వేషధారణలో చూపరులను అలరించారు.**



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 24: మంజీరా పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా కృష్ణుడికి పూజ మంగళ హారతులు నైవేద్యాలు ఆరగింపు కృష్ణుని ఉయ్యాలలో వేసి లాలి పాటలు పాడడం ఉట్టి కార్యక్రమం చిన్నపిల్లలు కృష్ణుని యొక్క వేషధారణలో గోపికల వేషధారణలో వచ్చి నృత్యాలతో కీర్తనలతో అందరినీ ఆకట్టుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో వాసవి మాట్లాడుతూ కృష్ణాష్టమి ఎందుకు జరుపుకుంటారో వివరించడం జరిగింది. కృష్ణుడు ద్వాపర యుగంలో దేవకి వసుదేవులకు అష్టమ సంతానంగా చెరసాలలో జన్మించడం జరిగింది. దేవకి అష్టమ సంతానమే కృష్ణుడు అతని దారా కంసుడికి ఆపద కలుగుతుందని తెలుసుకొని ముందు కలిగినటువంటి సంతా సంతానాన్ని పురిటిలోనే చంపేయడం జరిగింది.దేవకి అష్టమ సంతానం గా కృష్ణుడు జన్మించినప్పుడు అద్భుతంగా చెరసాలలోని తలుపులు తెరవబడ్డాయి. అక్కడ ఉన్నటువంటి వాళ్ళు సహాయంతో వసుదేవుడు రేపల్లె లో ఉన్న యశోద నందనుడు అనే దంపతులకు అప్పగించడం జరిగింది. వాళు అల్లారుముద్దుగా కృష్ణుని పెంచారు కృష్ణుని చిలిపిచేషలతో రేపల్లెలో స్నేహితులతో ఆవులతో లేగదూడలతో చక్కగా ఆడుకునేవాడు.తన బాల్యమంతా చిలిపి చేష్టలతోనే గడిపినటువంటివాడు అందుకే చిలిపి కృష్ణుడు అంటారు.చేత వెన్న ముద్ద చెంగల్వ పూదండ బంగారు మొలతాడు పట్టుదట్టి సందె తా వీధిలు సరిమువ్వ గజ్జలు చిన్ని కృష్ణ నిన్ను చేరి కొలుతు గొల్ల వాళ్ళ ఇళ్లలోకి వెళ్లి పాలు పెరుగు తినడం ఆ కుండలని వేరే వాళ్ళ ఇంట్లో వేయడం ఇలాంటివి చేయడం వలన గొడవలు పెట్టించడం కృష్ణ కుచేలుని స్నేహం కృష్ణుడు కృష్ణుడు చేసే ఆపడాలని గొల్ల భామలు వచ్చి యశోదకు మొుర పెట్టుకోవడం.సత్యభామ ,రాధలతో ఉండే తీరు పారిజాతా పహరణం సత్యభామ అలక ,కృష్ణ తులాభారం భారతంలో కౌరవ పాండవులకు ఏ విధంగా సహాయం చేశాడు. ద్రౌపదికి ఏ విధంగా సహాయం చేసాడు.ఇలాంటివన్నీ విద్యార్థులకు చక్కగా వివరించడం జరిగింది అన్ని రాష్ట్రాలలో ఈ పండగని రకరకాల పేర్లతో నిర్వహించడం జరుగుతుంది. కృష్ణుడు భగవద్గీతలో బోధించినటువంటి కర్మ సిద్ధాంతాలు ఈ లోకంలో ఎలాంటి పనులు చేయాలి మనుషులు ఏ విధంగా ఉండాలి అనేటువంటి గీతలో చక్కగా వివరించడం జరిగింది భూమి పైకి వచ్చినందుకు మనిషి జన్మగా అవతరించినందుకు ఇది గొప్ప వరమని ఎన్నో మంచి పనులు చేయాలని ,ఇతరులకు సహాయం చేయాలని భగవంతుని ప్రార్థించాలని ధర్మ మార్గంలో న్యాయ మార్గంలో నడవాలని గీత ద్వారా ఉపదేశించడం జరిగింది మనిషి చేసే పనుల పైనే మన కర్మ అనేది ఆధారపడి ఉంటుంది అని కృష్ణ పరమాత్ముడు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సురేష్ కుమార్,కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి,వాసవి, మౌనిక, మీనా, కృష్ణప్రియ, శ్రీశైలం, యాదగిరి పలువురు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,25 : జగిత్యాల రూరల్ మండలంలోని విజ్ఞాన్ యుపిఎస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం ముందస్తుగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలను విద్యార్థి విద్యార్థులచే ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో విద్యార్థి విద్యార్థులు గోపాలకృష్ణ, గోపికల వేషధారణలో చిన్నారులు అద్భుతంగా తయారై ఆహుతలను అలరింపజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో చిన్నారులు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కరస్పాండెంట్ రవీందర్ రావు మాట్లాడుతూ శ్రీకృష్ణుడు ఉద్భవించినటువంటి శ్రీకృష్ణాష్టమిని మన దేశంలోనే కాకుండా యావత్ ప్రపంచంలో కోలాహాలంగా నిర్వహించడం జరుగుతుందని తెలుపుతూ, ఈ ఉత్సాహానికి ఆప్యాయతకు మారుపేరుగా నిలుస్తున్న శ్రీకృష్ణాష్టమి అత్యంత భక్తిశ్రద్ధలతో కుటుంభసభ్యులతో ఆనందోత్సవాల మధ్య నిర్వహిస్తారని అన్నారు. విద్యార్థుల్లో భక్తి భావాలను పెంపొందించడానికై మరియు చారిత్రాత్మకమైన శ్రీకృష్ణుని చరిత్ర తెలియజేయానికై పాఠశాలలో నేడు ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించడం జరిగినదని ప్రత్యేకంగా శ్రీకృష్ణుడికి ఇష్టమైన నైవేద్యాలను సమర్పించారు. విద్యార్థిని విద్యార్థులు శ్రీకృష్ణుని గోపికల వేషాధారణలతో విచ్చేసి పండుగ వాతవర్ణాన్ని రెట్టింపు చేశారు. విద్యార్థులు ప్రదర్శించినటువంటి నందగోపాల ఓ..నందగోపాల నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినులు లింగమ్మ, రజిత, మల్లీశ్వరి, పావని, ఆయా రామక్క, పోషకులు తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ అడ్వాన్స్ లో ర్యాంక్ సాధించిన విద్యార్థి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ అరవింద్



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 24 : నిజామాబాద్ జిల్లా ముప్కాల్ మండలంలోని వేంపల్లి గ్రామంలో ఎంపీ ధర్మపురి అర్వింద్ శనివారం రోజు పర్యటించారు. ఈ సందర్భంగా వేంపల్లి గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు వెంకట్ నర్సయ్య కుమారుడు చరణ్ జేఈఈ అడ్వాన్స్ అల్ ఇండియా ఫలితాలలో 51వ ర్యాంక్ సాధించడంతో విద్యార్థి చరణ్ తల్లిదండ్రులను అభినందించారు.అలాగే చరణ్ కు చారవణిలో శుభాకాంక్షలు తెలిపారు.ఎంపీ అర్వింద్ ను విద్యార్థి చరణ్ తల్లిదండ్రులు శాలువతో సత్కరించారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ ఏలేటి మల్లికార్జున రెడ్డి, బీజేపీ నాయకులు నిమ్మల శ్రీనివాస్, గడ్డం సంతోష్ రెడ్డి, చిల్క దినేష్, నాయకుడు సంతోష్, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు నాయకుడు పద్మ, కల్లు స్వామి, నర్సింగ్ దాస్, లోక రాములు, మాజిత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత



తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి నంగునూరు మండలం రాజగోపాల్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో రాజగోపాల్ పేట ఎస్సై ఎండి ఆసిఫ్ వారి సిబ్బంది తో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో నాగరాజుపల్లి గ్రామ బస్టాండ్ వద్ద టీజీ 03 టీ 0274 ఆటో లో తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డ్ దారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్న పిడిఎస్ రైస్ ను రేషన్ కార్డ్ దారుల నుండి తక్కువ ధరకు కొని మార్కెట్లో ఎక్కువ ధరకు విక్రయిస్తూ హనుమకొండ కి చెందిన బుక్య గణేష్, బుక్య తరుణ్ కుమార్,మాడోతూ రవికుమార్ కలిసి అక్రమంగా సిద్దిపేట కు తరలిస్తుండగా పట్టుకొని విచారించి పిఎస్ కు తీసుకొచ్చి కేసు నమోదు చేయడం జరిగింది

## గండ్రపల్లి గ్రామానికి చెందిన పలు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరిక



తెలంగాణ కెరటం హుజురాబాద్ ప్రతినిధి ఆగస్టు 24 కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం గంటపల్లి గ్రామానికి చెందిన ఎర్రబెల్లి రాజేశ్వరరావు మండల అధ్యక్షులు వారి సమక్షంలో హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఓడితల ప్రణయ్ బాబు, వారి నివాసంలో గండ్రపల్లె గ్రామానికి చెందిన 30 మంది సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరినారు, వారిని ప్రణయ్ బాబు కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించినారు. అనంతరము మహిళలు కలిసి వారి సమస్యను వ్యక్తపరచగా తప్పకుండా తీరుస్తానని వారికి హామీ ఇవ్వడం జరిగినది. ప్రజల కొరకు పనిచేసే పార్టీ, రైతుకు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు, పేదవారికి ఇళ్ల స్థలాలను, త్వరలో ఇండ్లు లేని వారికి ఇండ్లు కూడా ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీ, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదాల లింగారావు, గాజ వీర గోపాల్, గాజ కుమారు, బలుగూరి రాజేశం, పుల్లూరి సదానందం తదితరులు పాల్గొన్నారు.

## డీకే సూపర్ మార్కెట్ ను ప్రారంభించిన హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ వోడితల ప్రణవ్

తెలంగాణ కెరటం హుజూరాబాద్ జమ్మికుంట ప్రతినిధి ఆగస్టు 24 కరీంనగర్ జిల్లా జమ్మికుంట మరియు చుట్టుపక్కల ప్రజలకు అందుబాటులో నాణ్యతతో కూడిన సరుకులు ఇస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న జమ్మికుంట బస్టాండ్ ఎదురుగా ఉన్న డీకే సూపర్ మార్కెట్ నాణ్యతతో సరసమైన ధరలకు ఇస్తూ 1500 రూపాయల కొనుగోలు పై ఒక కూపన్ ఇస్తున్నారు. 100 కూపన్లపై ఒక గిఫ్ట్ ఉచితంగా ఇవ్వబడును ఈరోజు హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఒడితల ప్రణయ బాబు, చేతుల మీదుగా డ్రా తీయగా పార్లపల్లి గ్రామానికి చెందిన సుజాత, రామన్నపల్లె గ్రామానికి చెందిన రామకృష్ణకు డీకే సూపర్ మార్కెట్ షాపు యజమాని బూర కర్ణాకర్, డ్రెస్సింగ్ టేబుల్స్ బహుమతులు ఇవ్వగా వారు సంతోషాన్ని వ్యక్తపరుస్తూ ఇందులో నాణ్యతతో తక్కువ రేట్లతో ఉన్నాయని మరియు నమ్మకంగా మాకు ఫోన్ చేసి మీకు బహుమతి వచ్చిందని తీసుకోవడానికి రండి. అని చెప్పడం గర్వంగా ఉందని తీసుకున్నవారు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ దేశిని స్వప్నకోటి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్ మరియు షాప్ సిబ్బంది, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.



# హైడ్రా తరహా చట్టాన్ని కోరుట్లలో అమలు చేయాలి

**– ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్**



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,24 : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానటిరింగ్ అండ్ ప్రొటెక్షన్) తరహా చట్టాన్ని కోరుట్ల పట్టణంలో అమలు చేయాలని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ కోరారు. శనివారం కోరుట్ల లోని సి.ప్రభాకర్ గ్రంథాలయంలో అధ్యక్షులు చెన్న విశ్వనాథంతో కలిసి పేట భాస్కర్ పాత్రికేయులతో మాట్లాడుతూ పట్టణంలోని తాళ్ల చెరువు, మద్దెలచెరువు ఎఫ్టిఎల్ భూములు, కంచెరకుంట, పితిరికుంట, కుమ్మరి కుంట, లస్మాగౌడ్ కుంట, వాగు పరివాహక ప్రాంతం బఫార్ జోన్, రోడ్లు, చెరువుల కాల్వలు, దేవాలయ, వక్ బోర్డ్ భూములు అన్యాక్రాంతం అవుటూ కబ్జాదారుల కబంధ హస్తల్లో ఆక్రమ నిర్మాణాలు జరుగుతున్నయని ఆరోపించారు. రేపటి తరానికి నేచర్ అందించిన చెరువులను, కుంటలను కాపాడలని పేరుకు పెద్దమనుషుల్లా వుంటు ప్రభుత్వ భూములను కబ్జాలు చేయడం సరికాదని ఇకనైనా స్వచ్ఛందగా ప్రభుత్వ భూములను ప్రభుత్వ ఆధీనంలోకి అందించాలని కబ్జాదారులకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి మంచి నిర్ణయంతో తెచ్చిన హైడ్రా చట్టం కోరుట్లలో కూడా అమలు చేయాలని ప్రభుత్వ యంత్రాంగాన్ని, ప్రజాప్రతినిధులును పేట భాస్కర్ కోరారు. ఈ సమావేశంలో కోరుట్ల డెవలప్మెంట్ ఫోరం అధ్యక్షులు చెన్న విశ్వనాథం, గంగపుత్ర సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఇట్యాల రాజేందర్, కార్మిక నేత సుతారి రాములు, కవి రాస భూమయ్య, జేఏసీ, అంబేద్కర్ సంఘాల నాయకులు శనిగారపు రాజేష్, జాగర్ల రాజయ్య, ఎస్.రాజయ్య, బింగి లక్ష్మీ కాంతం, అందె వంశీ, సామల్ల రాజేశం, ఎనుగందుల రాజనర్సయ్య, మరిపెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుండాల పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

తెలంగాణ కెరటం, వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి,25 దోమ మండలంలోని గుండాల్ పాఠశాలలో శనివారం ముందస్తుగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలను విద్యార్థి విద్యార్థులచే ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో విద్యార్థి విద్యార్థులు గోపాలకృష్ణ, గోపికల వేషధారణలో చిన్నారులు అద్భుతంగా తయారై ఆహుతలను అలరింపజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో చిన్నారులు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ప్రతాన ఉపాధ్యాయులు వెంకటరెడ్డి టీచర్ కృష్ణయ్య, మాట్లాడుతూ శ్రీకృష్ణుడు ఉద్భవించినటువంటి శ్రీకృష్ణాష్టమిని మన దేశంలోనే కాకుండా యావత్ ప్రపంచంలో కోలాహాలంగా నిర్వహించడం జరుగుతుందని తెలుపుతూ, ఈ ఉత్సాహానికి ఆప్యాయతకు మారుపేరుగా నిలుస్తున్న శ్రీకృష్ణాష్టమి అత్యంత భక్తిశ్రద్ధలతో కుటుంభసభ్యులతో ఆనందోత్సవాల మధ్య నిర్వహిస్తారని అన్నారు. విద్యార్థుల్లో భక్తి భావాలను పెంపొందించడానికై మరియు చారిత్రాత్మకమైన శ్రీకృష్ణుని చరిత్ర తెలియజేయానికై పాఠశాలలో నేడు ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించడం జరిగినదని ప్రత్యేకంగా శ్రీకృష్ణుడికి ఇష్టమైన నైవేద్యాలను సమర్పించారు. విద్యార్థిని విద్యార్థులు శ్రీకృష్ణుని గోపికల వేషాధారణలతో విచ్చేసి పండుగ వాతవర్ణాన్ని రెట్టింపు చేశారు. విద్యార్థులు ప్రదర్శించినటువంటి నందగోపాల ఓ..నందగోపాల నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పాఠశాల పోషకులు తదితరులు పాల్గొన్నారు...



# కష్టాల్లో ఉన్నవారికి అండగా ఉంటా

తెలంగాణ కెరటం హుజురాబాద్ ప్రతినిధి ఆగస్టు 24: హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ కష్టాల్లో ఉన్నవారికి అండగా ఉంటూ చేయూత అందిస్తానని, ఆపద ఉన్నవారు సమాచారం అందిస్తే తప్పకుండా స్పందిస్తానని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వొడిదల ప్రణవ్ అన్నారు. హుజరాబాద్ నియోజకవర్గంలో వివిధ కారణాల వల్ల అనారోగ్యంతో చికిత్స పొందుతున్న బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధికి సంబంధించిన చెక్కులను శుక్రవారం రోజున అందజేశారు.ముఖ్యమంత్రి సహాయ నిధులు కొంతవరకు కుటుంబాలకు భరోసాగా ఉంటుందని..అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రిలోచికిత్సలు జరుగుతున్నాయని, రోగులకు అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితోపనిచేస్తుందని అన్నారు. హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ పేషెంట్లను దృష్టిలో ఉంచుకొని గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో అదనపు బెడ్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.



# బాధితురాలి ఆక్రందనలు ఎవరికీ వినబడలేదా?




కోల్‌కతా : అమానుష ఘటన జరిగిన ఆర్‌జికార్ ఆస్పత్రిలోని సెమినార్ హాల్‌లో ఎలాంటి అంతరాయం, అడ్డంకులు లేకుండా నేరం ఎలా జరిగిందనే విషయమ్పై సిబిఐ ప్రధానంగా దృష్టి కేంద్రీకరించింది. సెమినార్ హాల్ తలుపునకు బోల్ట్ విరిగి వుండడాన్ని గమనించింది. దీనిపై విద్యార్థులను ప్రశ్నించగా, కొంతకాలంగా బోల్ట్ పనిచేయడం లేదని, దానిపై ఇంతకుముందు కూడా అధికారులకు ఫిర్యాదులు చేసినట్లు వారు తెలిపారు. తలుపునకు బోల్ట్ లేనపుడు లోపల బాధితురాలు చేసిన ఆక్రందనలు ఎవరికీ వినిపించలేదా అని అధికారులు ఆశ్చర్యపోతున్నారు. పైగా ఎవరూ లోపలకు రాకుండా బయట ఎవరినైనా కాపలాగా పెట్టి వుంటారా అనే కోణంలో కూడా పరిశీలిస్తున్నారు. దీన్ని నిర్ధారించుకునేందుకు వారు సిసి టివి ఫుటేజీని సమీక్షిస్తున్నారు. 9వ తేదీ రాత్రి 2 నుండి 3గంటల మధ్యలో బాధితురాలు సెమినార్ హాల్లోకి ప్రవేశించిందని ప్రాధమిక పరిశీలనలో వెల్లడైంది. సెమినార్ హాల్లో ఆమె పడుకుని వుండగా చూసినట్లు డ్యూటీలో డాక్టరు కూడా తెలిపారు. ఆ రాత్రి హాల్లో పడుకున్నా ఆమె తలుపు వేసుకోకపోవడానికి కారణం బోల్ట్ విరిగి వుండడమేనని, ఇది అందరికీ తెలిసిన విషయమేనని అక్కడి డాక్టర్లు, ఇంటర్న్‌లు, జూనియర్ డాక్టర్లు తెలిపారని సిబిఐ అధికారులు చెప్పారు. బాధితురాలితో కలిసి ముందు రోజు రాత్రి డిన్నర్ చేసిన ముగ్గురు జూనియర్ డాక్టర్లు, ఒక ఇంటర్న్‌కు కూడా పాలిగ్రాఫ్ పరీక్ష నిర్వహించనున్నారు. ఈ నేరంలో వారి పాత్ర వుందా? లేదా? అనేది నిర్ధారించుకోవడానికి ఈ చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

# బెంగాలీ నటిపై బైకర్ దాడి..

ఆగస్టు 9న కోల్‌కతాలోని ఆర్‌జి కర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో ట్రైనీ డాక్టర్‌పై జరిగిన ఘోరమైన అత్యాచార ఘటన తర్వాత 'సిటీ ఆఫ్ జాయ్' ప్రస్తుతం అనేక నిరసనలకు సాక్షిగా నిలుస్తోంది. తాజాగా కోల్‌కతా నగరంలో శుక్రవారం (ఆగస్ట్ 23న) సాయంత్రం బెంగాలీ నటి పాయెల్ ముఖర్జీ (%ూఖఎవశ్రీ వీబఎష్ట్రవతీయవవ%) కారు నడుపుతుండగా ఓ బైకర్ దాడి చేశాడు. ఈ మేరకు నటి పాయెల్ తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఆ సంఘటన గురించి వివరిస్తూ లైవ్ వీడియోను పంచుకున్నారు. "సౌత్ కోల్‌కతాలోని సదరన్ ఎవెన్యూ సమీపంలో ఆమె డ్రైవింగ్ చేస్తున్నప్పుడు ఈ దాడి జరిగింది. బైకర్ మొదట అద్దాన్ని పగలగొట్టాడు. దీంతో పాయెల్ తీవ్రంగా గాయపడింది. ఆ భయంకరమైన అనుభవాన్ని గుర్తుచేసుకుంటూ ఏడుస్తూ వీడియో చేసింది. ఒక మహిళపై నడిరోడ్డులో అది కూడా బాగా రద్దీగా ఉన్న ప్రాంతంలో కారును ఆపి దాడి చేస్తున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని నటి పాయెల్ ముఖర్జీ వీడియోలో చెప్పారు. ఆమె మాటల్లో.."నా భద్రతకు భయపడి నేను బయటకు రావడానికి నిరాకరించడంతో..ఆ వ్యక్తి నా కుడి వైపు కిటికీ అద్దాన్ని కొట్టి, దానిని ముక్కలుగా చేసి, నా చేతికి గాయం చేశాడు. ఇప్పుడు మనం ఎలాంటి సమాజంలో బతుకుతున్నామో అర్థం అవట్లేదు. సాయంత్రం వేళ రద్దీగా ఉండే వీధిలో ఒక స్త్రీపై..ఈ విధంగా దాడి జరిగితే..ప్రస్తుత వాస్తవ పరిస్థితిని కళ్ళకు కట్టినట్లు తెలియజేస్తుంది. మహిళల భద్రత సమస్యపై కోల్‌కతా నగరం అంతటా ఓ వైపు ర్యాలీలు చేస్తుండగా..మరోవైపు ఈ దాడి ??జరిగింది" అని పాయెల్ తన వీడియోలో వెల్లడించింది. అదే జన సంచారం లేని ప్రాంతంలో ఈ దాడి జరిగి ఉంటే తను ప్రాణాలతో ఉండేదాన్ని కాదని తెలిపింది.పాయెల్ ముఖర్జీ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో దాడి చేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అయితే పాయెల్ కారు తన బైకును రాసుకుంటూ వెళ్లడంతోనే దాడి చేసినట్లు యువకుడు చెప్పాడు. యువకుడు చెప్పినదాంట్లో నిజం లేదని పాయెల్ స్పష్టం చేసింది. ఇదిలా ఉంటే దాడి ఘటన రాజకీయ రంగు పులుముకుంది. బెంగాల్ బీజేపీ పాయెల్ ముఖర్జీ వీడియోను సోషల్ మీడియాలో పోస్టు చేస్తూ సీఎం మమత సర్కార్ పై నిప్పులు చెరిగింది. మహిళలకు కోల్‌కతా నగరం అంటేనే భయపడేలా మమత సర్కార్ వ్యవహరిస్తోందని నిప్పులు చెరిగింది. దీనితో పాటు, దాడి చేసిన ఆ వ్యక్తి బైక్ వివరాలను కూడా నటి పంచుకుంది.

## బంగ్లాదేశ్ సుప్రీం కోర్టు మాజీ జడ్జి అరెస్ట్

ఢాకా: దేశం దాటే ప్రయత్నం చేస్తుండగా.. బంగ్లాదేశ్ సుప్రీం కోర్టు మాజీ జడ్జిని ఆ దేశ సైనికులు అరెస్ట్ చేశారు. బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోవడంతో అక్కడ తాత్కాలిక ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. నోబెల్ గ్రహీత ముహమ్మద్ యూనస్ ఆగస్టు 8వ తేదీన తాత్కాలిక ప్రభుత్వ ప్రధాన సలహాదారుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆ తరువాత హసీనా ప్రభుత్వంలో పనిచేసిన మాజీ విదేశాంగ మంత్రి హసన్ మహమూద్, మాజీ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి దీపూ మోని, పలువురు ఉన్నతాధికారులను సైనికులు అరెస్టు చేశారు. అవామీ లీగ్ పార్టీకి చెందిన నాయకుల ప్రాణాలకు ముప్పు ఉండడంతో వారు సైనిక స్థావరాల్లో ఆశ్రయం పొందుతున్నారని అధికారులు తెలిపారు. కాగా మాజీ న్యాయశాఖ మంత్రి అనిసుల్ హుక్, మాజీ ప్రధాని సలహాదారు సల్మాన్ ఎఫ్ రహ్మా ఢాకా నుంచి పారిపోవడానికి ప్రయత్నించడంతో సైనికులు వారిని అరెస్ట్ చేశారు. జర్నలిస్టు దంపతులు ఫర్జానా రూపా, ఆమె భర్త షకీల్ అహ్మద్‌లను కూడా అరెస్టు చేశారు. ఇండియా సరిహద్దులో సిల్హెట్ వద్ద దేశం దాటడానికి మాజీ జడ్జి షంషుద్దీన్ చౌదురి మాణిక్ ప్రయత్నించినట్లుగా స్థానిక మీడియా తెలిపింది. సిల్హెట్‌లోని కనైఘాట్ సరిహద్దు మీదుగా భారత్‌కు వెళ్లడానికి ప్రయత్నించిన షంషుద్దీన్‌ను

# కమిషనరేట్ పరిధిలో సర్ప్రైజ్ వాహనాల తనిఖీలు

**– పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ**

తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి ఆగస్టు 24: రోడ్డు ప్రమాదాల నివారణ గురించి అక్రమ రవాణా నివారణ గురించి, వాహనాల తనిఖీ ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించకుండా నెంబర్ ప్లేట్ లేని 28 వాహనాలపై కేసులు నమోదు జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 64 నమోదు ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో రాజీవ్ రహదారిపై మరియు ఇతర రహదారులపై ప్రత్యేకంగా వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగింది. వాహనాల తనిఖీలలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 64 నమోదు చేయడం జరిగింది, మరియు నెంబర్ ప్లేట్ లేని వాహనాల 28 కేసులు నమోదు చేయడం జరిగింది.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మరియు డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలు అక్రమ రవాణా నివారించడం గురించి తదితర అంశాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగిందన్నారు. తరచుగా సర్ప్రైజ్ వాహనాల తనిఖీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలకు నెంబర్ ప్లేట్ తప్పకుండా వేయించుకోవాలని సూచించారు. పోలీస్ అధికారులు సిబ్బంది తరచుగా లాడ్జిలలో తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు లక్ష్మీ బాబు, విద్యాసాగర్, ఉపేందర్, శ్రీను, సైదా, లతీఫ్, శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, మురళి, మరియు సంబంధిత ఎస్ఐలు, పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు





తెలంగాణ కెరటం బెజ్జంకి ప్రతినిధి ఆగస్టు 24 : శ్రీ కృష్ణాష్టమిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని గీతా ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థులచే, బెజ్జంకి లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకృష్ణ భగవానునికి ప్రత్యేక పూజలు చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన లయన్ గుంటుక చంద్రప్రకాశ్ ను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. విద్యార్థులు తరగతుల వారీగా ఉట్టికొట్టి సంబరాలు చేసుకున్నారు. గోపిక-కృష్ణ వేశాధారణలు విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు నారోజు శంకరాచారి, సెక్రటరీ బెజుగం విశ్వప్రసాద్, పాఠశాల కరస్పాండెంట్ నారెడ్డి సుదర్శన్ రెడ్డి ప్రధానాచార్యులు ఎస్వి శేషాచార్యులు, సుధాకర్ రెడ్డి, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రామాయంపేట మంజీరా పాఠశాలలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

### విద్యార్థులు పలు వేషధారణలో చూపరులను అలరించారు.








తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 24: మంజీరా పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా కృష్ణుడికి పూజ మంగళ హారతులు నైవేద్యాలు ఆరగింపు కృష్ణుని ఉయ్యాలలో వేసి లాలి పాటలు పాడడం ఉట్టి కార్యక్రమం చిన్నపిల్లలు కృష్ణుని యొక్క వేషధారణలో గోపికల వేషధారణలో వచ్చి నృత్యాలతో కీర్తనలతో అందరినీ ఆకట్టుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవి మాట్లాడుతూ కృష్ణాష్టమి ఎందుకు జరుపుకుంటారో వివరించడం జరిగింది. కృష్ణుడు ద్వాపర యుగంలో దేవకి వసుదేవులకు అష్టమ సంతానంగా చెరసాలలో జన్మించడం జరిగింది. దేవకి అష్టమ సంతానమే కృష్ణుడు అతని దారా కంసుడికి ఆపద కలుగుతుందని తెలుసుకొని ముందు కలిగినటువంటి సంతా సంతానాన్ని పురిటిలోనే చంపేయడం జరిగింది.దేవకి అష్టమ సంతానం గా కృష్ణుడు జన్మించినప్పుడు అద్భుతంగా చెరసాలలోని తలుపులు తెరవబడ్డాయి. అక్కడ ఉన్నటువంటి వాళ్ళు సహాయంతో వసుదేవుడు రేపల్లె లో ఉన్న యశోద నందనుడు అనే దంపతులకు అప్పగించడం జరిగింది. వాళ్లు అల్లారుముద్దుగా కృష్ణుని పెంచారు కృష్ణుని చిలిపిచేషలతో రేపల్లెలో స్నేహితులతో ఆవులతో లేగదూడలతో చక్కగా ఆడుకునేవాడు.తన బాల్యమంతా చిలిపి చేష్టలతోనే గడిపినటువంటివాడు అందుకే చిలిపి కృష్ణుడు అంటారు.చేత వెన్న ముద్ద చెంగల్వ పూదండ బంగారు మొలతాడు పట్టుదట్టి సందె తా వీధిలు సరిమువ్వ గజ్జలు చిన్ని కృష్ణ నిన్ను చేరి కొలుతు గొల్ల వాళ్ళ ఇళ్లలోకి వెళ్లి పాలు పెరుగు తినడం ఆ కుండలని వేరే వాళ్ళ ఇంట్లో వేయడం ఇలాంటివి చేయడం వలన గొడవలు పెట్టించడం కృష్ణ కుచేలుని స్నేహం కృష్ణుడు కృష్ణుడు చేసే ఆపడాలని గొల్ల భామలు వచ్చి యశోదకు మొర పెట్టుకోవడం.సత్యభామ ,రాధలతో ఉండే తీరు పారిజాతా పహరణం సత్యభామ అలక ,కృష్ణ తులాభారం భారతంలో కౌరవ పాండవులకు ఏ విధంగా సహాయం చేశాడు. ద్రౌపదికి ఏ విధంగా సహాయం చేసాడు.ఇలాంటివన్నీ విద్యార్థులకు చక్కగా వివరించడం జరిగింది అన్ని రాష్ట్రాలలో ఈ పండగని రకరకాల పేర్లతో నిర్వహించడం జరుగుతుంది. కృష్ణుడు భగవద్గీతలో బోధించినటువంటి కర్మ సిద్ధాంతాలు ఈ లోకంలో ఎలాంటి పనులు చేయాలి మనుషులు ఏ విధంగా ఉండాలి అనేటువంటి గీతలో చక్కగా వివరించడం జరిగింది భూమి పైకి వచ్చినందుకు మనిషి జన్మగా అవతరించినందుకు ఇది గొప్ప వరమని ఎన్నో మంచి పనులు చేయాలని ,ఇతరులకు సహాయం చేయాలని భగవంతుని ప్రార్థించాలని ధర్మ మార్గంలో న్యాయ మార్గంలో నడవాలని గీత ద్వారా ఉపదేశించడం జరిగింది మనిషి చేసే పనుల పైనే మన కర్మ అనేది ఆధారపడి ఉంటుంది అని కృష్ణ పరమాత్ముడు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సురేష్ కుమార్,కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి,వాసవి, మౌనిక, మీనా, కృష్ణప్రియ, శ్రీశైలం, యాదగిరి పలువురు పాల్గొన్నారు.

# నాగారం మున్సిపల్ పరిధిలో హోటళ్లపై ఆకస్మిక తనిఖీలు..

**– మున్సిపల్ కమిషనర్ రాజేంద్ర కుమార్ ఆధ్వర్యంలో..**

**– ఆరు హోటళ్లపై 95 వేల జరిమానా.**





కీసర / నాగారం, ఆగస్టు 24 (తెలంగాణ కెరటం) నాగారం మున్సిపల్ కమీషనర్ రాజేంద్ర కుమార్ ఆధ్వర్యంలో శనివారం పలు హోటళ్ల పై ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ రాజేంద్ర కుమార్ మాట్లాడుతూ.. నాణ్యత ప్రమాణాలు పాటించని వివిధ హోటళ్లపై తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. అందులో ప్రధానంగా విజయదుర్గ రెస్టారెంట్, అరేబియన్ మండి, ఓహెూ హైదరాబాది హోటల్, హవిస హోటల్, రెడ్ బకెట్ బిర్యానీ, గోదావరి రెస్టారెంట్ వీటికి రూ. 95,000/- జరిమానా విధించినట్లు తెలిపారు. ప్రజలకు నాణ్యత లేని ఆహారాన్ని విక్రయించినట్లయితే ఎంతటి వారైనా ఉపేక్షించబోమని అలాంటి హోటల్లకు లైసెన్సులు రద్దు చేసి శాశ్వతంగా మూసి వేస్తామని హోటల్ యజమానులతో హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ రాంరెడ్డి, వార్డు ఆఫీసర్స్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మృతి చెందిన బాలయ్య కుటుంబాన్ని పరామర్శించిన నిజాంపేట మండలం మాజీ జెడ్పిటిసి సభ్యుడు పంజ విజయ్ కుమార్.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 24: బీజేపీ మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ జడ్పీటీసీ సభ్యుడు పంజ విజయ్ కుమార్ నిజాంపేట గ్రామంలో ఇటీవల సోన్నాయిల బాగయ్య అకాల మృతి చెందినందున ఇట్టి విషయాన్ని తెలుసుకొని వారి కుమారుడు దుర్గాప్రసాద్ కు మనో ధైర్యన్నీ ఇస్తూ వారి కుటుంబానికి ఆ భగవంతుడు అన్ని విధాలా ఆదుకునే విదంగా మనోధైర్యం ఇవ్వాలని కోరుతూ వారి కుటుంభానికి ఆర్థిక సహాయం చేయటం జరిగింది. ఇందులో బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి మాజీ ఉపసర్పంచ్ భానప్పగారి సుధాకర్ రెడ్డి,జిల్లా నాయకుడు జంగపల్లి శంకర్ గౌడ్,మండల అధ్యక్షుడు,దయానంద రెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు. కాల్వల రాజు,మండల నాయకులు.కార్తీక్,బూత్ అధ్యక్షుడు కమ్మరి చింట్టు,పంబల బంట్టి,యేసురెడ్డి,నల్ల యాదగిరి,సాధుల గణేష్,కాల్వల శ్రీకాంత్,చాకలి శ్రీకాంత్, కాల్వల హరిప్రసాద్, కొళ సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ముగిసిన యోగసన పోటీలు.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 24:చేగుంట లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో జరిగిన జిల్లా స్థాయి యోగాసన పోటీలలో జిల్లా నలుమూలల నుండి 183 మంది క్రీడాకారులు క్రీడాకారినిలు పాల్గొనగా అందులో నుండి అతుత్తమ ప్రతిభ చూపిన వారిని ఎంపిక చేసినట్టు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కర్ణం గణేష్ రవికుమార్,భుజగేందర్ రెడ్డి తెలిపారు.సబ్ జూనియర్ బాలికల ట్రెడిషనల్ యోగ విభాగంలో 1,శైలజ మోడల్ స్కూల్ టేక్మాల్ 2,నవిత రెసిడెన్షియల్ స్కూల్ మెదక్ 3,రిత్విక రాచపల్లి ఎంపికవ్వగా ఆర్టిస్టిక్ యోగా పెయిర్ విభాగంలో నికిత,వర్ష,సింగల్ విభాగంలో నికిత ఎంపికయ్యారు.రితమిక్ పెయిర్ విభాగం లో రాణికుమారి, స్వాతి చేగుంట ఎంపికయ్యారు. సబ్ జూనియర్ బాలుర ట్రెడిషనల్ విభాగంలో 1,మణికంఠ టేక్మాల్,2,శ్రీరామ్ నాయక్ తూప్రాన్,3,రంజిత్ కుమార్ టేక్మాల్ ఎంపికవ్వగా ఆర్టిస్టిక్ పెయిర్ విభాగం లో నవదీప్,జస్వంత్,రిథమిక్ పెయిర్ విభాగంలో పవన్ సాయి,రేవంత్ ఎంపికయ్యారు జూనియర్ బాలికల ట్రెడిషనల్ విభాగంలో 1,స్వర్ణలత సోషియల్ వెల్ఫేర్ మెదక్2,మన్షో 3,నికిత గర్ల్స్ రెసిడెంషల్ స్కూల్ మెదక్ ఎంపికవ్వగా,ఆర్టిస్టిక్ పెయిర్ విభాగం లో పూజ,శిరీష ఎంపికయ్యారు. జూనియర్ బాలుర ట్రెడిషనల్ యోగ విభాగం లో 1,మనితేజ,2,మహేష్3,రాజమల్లు ఎంపికవ్వగా ఆర్టిస్టిక్ పెయిర్ విభాగం లో యుగేందర్,సాయి క్రిష్ణ చేగుంట ఎంపికయ్యారు సీనియర్ బాలికల ట్రెడిషనల్ విభాగం లో 1,మమత 2, వనజ3,నికిత ట్రైబల్ డిగ్రీ కాలేజ్ మెదక్ ఎంపికవ్వగా,ఆర్టిస్టిక్ పెయిర్ విభాగం లో అరుణ,శిరీష ఎంపికవ్వగా సింగల్ విభాగం లో కవిత ట్రైబల్ డిగ్రీ కాలేజ్ మెదక్ ఎంపికయ్యారు. బాలుర ట్రెడిషనల్ విభాగం లో 1,కార్తిక్,2,కృష్ణ,ఆశీర్వాద్ ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ చక్రవర్తి, జిల్లా యోగసన స్పోర్ట్స్ కోశాధికారి సత్యనారాయణ,ఆర్గనైజింగ్ సెక్రెటరీ నర్సింలు ప్రపంచ నంబర్ వన్ రెఫరీ శ్రీదేవి,పి. ఈ.టి లు శ్యామ్,అల్లి నరేష్,కర్ణం మల్లీశ్వరి, ప్రీతి,మమత,బాలరాజ్,ప్రవీణ్,నవీన్,మనోహర్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





తెలంగాణ కెరటం నందిగామ మండల ప్రతినిధి ఆగస్టు 24: పేదలకు ఆపదలో ఆపన్న హస్తంలా సీఎం రిలీఫ్ ఫండ్ ఉపయోగపడుతుంది అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్ నగర్ ఎమ్మెల్యే కార్యాలయం లో నందిగామ మండలలోని రంగాపూర్ గ్రామస్తులకు శనివారం 2 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకుల తో కలిసి పంపిణి చేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ.... సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు ఆపన్న హస్తం లాంటిదని సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో సింగిల్ విండో చైర్మన్ తోట రాజగోపాల్ రంగాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఆకుల జ్ఞానేశ్వర్, రవీందర్ గౌడ్,, చందు యాదవ్, జంగా నర్సింహా, జింకల జంగయ్య , చోట మైపాల్ ,, కాంగ్రెస్ పార్టీ నాయకులు, నవపేట రామారావు, లబ్ధిదారులు తోట అంజయ్య, కల్వకోల్ గణేష్,పాల్గొన్నారు..

# సమయానికి ఆర్టిసి బస్సులు రావడంలేదని కామారెడ్డి డిఎం కి వినతి పత్రం ఇచ్చిన స్పందించని ఆర్టీసీ డిఎం పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 24: కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండల కేంద్రంలో విద్యార్థులు బీబీపేట్ స్ట్రీట్ లైట్ వద్ద బస్సులను నిలిపి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ మాకు సరైన సమయంలో బస్సులు రాకపోవడం వల్ల మేము కళాశాలకు లేటుగా వెళ్లడం వల్ల క్లాసులు మిస్ అవుతున్నామని అందుకే ఈ ధర్నా కార్యక్రమం నిర్వహించమని, ఎన్నిసార్లు డిపో మేనేజర్ కి చెప్పినా కూడా మమ్మల్ని పట్టించుకోవడంలేదని ఇలా అయితే మా చదువులకు ఆటంకాలు కలుగుతుందని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్వహించామన్నారు. ఉదయం 7 గంటల నుండి7:30 మాకు బస్సు వచ్చే విధంగా ఆర్టీసీ డిపో మేనేజర్స్ స్పందించాలని వారు పేర్కొన్నారు. కామారెడ్డి ఆర్టీసీ డిఎంకు ఎన్నిసార్లు వినతిపత్రం ఇచ్చిన చూసి చూడనట్టుగా వ్యవహరిస్తుందని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్టీసీ బస్సులు సమయానికి రావడం లేదని విద్యార్థుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఉదయం మొత్తానికే బస్సస్ లేవు కావున మాకు బస్సు కావాలి అని కోరుకుంటున్నాము ఇంటర్ విద్యార్థులకు చాలా ఇబ్బంది అవ్వుతుంది. బస్సు లేక చాలా కష్టం అవుతుంది కావున మళ్ళీ యధావిధిగా మాకు ఉదయం శెట్టల్ గా ఇస్సనగర్ మరియు మల్కాపూర్ బస్సు కావాలి అని కోరుకుంటున్నారు.

# ఎఫ్టిఎల్, బఫర్ జోన్ లలోని అక్రమ కట్టడాలను కూల్చివేయాలి

తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,24 : కోరుట్ల పట్టణంలోని ఎఫ్టిఎల్, బఫర్ జోన్ లలోని అక్రమ కట్టడాలను అధికారులు వెంటనే కూల్చివేయాలని కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కటుకం చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ఎఫ్టిఎల్, బఫర్ జోన్ లలో నిర్మించిన అక్రమ కట్టడాలు, ఫంక్షన్ హాల్ లను, చెరువులు కుంటలను ఆక్రమించి కట్టిన కట్టడాలను మున్సిపల్, రెవెన్యూ అధికారులు గుర్తించి వెంటనే కూల్చివేయాలన్నారు. లేని పక్షంలో జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేస్తామని పేర్కొన్నారు.



# సాయి జీనియస్ హై స్కూల్లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,24 : కోరుట్ల పట్టణంలోని సాయి జీనియస్ హై స్కూల్ లో శనివారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు చిన్ని కృష్ణుడు, గోపిక వేషధారణలో అందరిని అలరించారు. కురుక్షేత్రాన్ని నడిపించిన శ్రీకృష్ణుని జన్మదిన సందర్భంగా జరుపుకునే కృష్ణాష్టమి వేడుకలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు, చిన్ని కృష్ణుని ఉట్టి కొట్టే కార్యక్రమం అందర్నీ ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చౌకి రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# వైద్యుల నిర్లక్ష్యం ఐదేళ్ల బాలుడు మృతి



తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి ఆస్పత్రి వద్ద కుటుంబీకుల ఆందోళన మిన్నంటిన బంధువుల రోదనలు సిద్దిపేట పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో ఘటన ఐదు రోజులుగా చికిత్స పొందుతున్న ఆయాన్స్ లి రెండు రకాల డెంగ్యూ వైరస్ లు సోకడం తోనే బాలుని కుటుంబ సభ్యులను సముదాయించిన వన్ టౌన్ పోలీసులు వైద్యుల నిర్లక్ష్యం కారణంగా బాలుడు మృతి చెందిన సంఘటన శనివారం సిద్ధిపేట ప్రైవేట్ ఆస్పత్రిలో చోటు చేసుకుంది. తమ బిడ్డ మృతికి వైద్యుల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని ఆరోపిస్తూ బాలుని కుటుంబ సభ్యులు, బంధువులు ఆస్పత్రి ఎదుట ఆందోళనకు దిగారు. బాలున్ని తలచుకుంటూ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఏడ్చిన తీరు అక్కడున్న వారందరిని కంటతడి పెట్టించింది. బాలుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... సిద్ధిపేట జిల్లా చిన్నకోడూరు మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన రాజు రజిత లకు అయాన్స్ (5) కుమారుడు కలడు, వారు ప్రస్తుతం సిద్ధిపేట పట్టణంలోని మైత్రివనంలో నివాసముంటున్నారు. ఈ నెల 19న బాలునికి జ్వరం రాగా సిద్ధిపేట లోని అశ్వత్ పిల్లల ఆస్పత్రి తీసుకువచ్చారు. పరీక్షించిన వైద్యులు మాత్రలు రాసిచ్చి ఇంటికి పంపారు. అయినా జ్వరం తగ్గకపోవడంతో ఈ నెల 22న మరోసారి బాబును ఆస్పత్రికి తీసుకువచ్చారు. రక్త పరీక్షలు చేసిన తర్వాత అతనికి డెంగ్యూ జ్వరం వచ్చింది. ఆస్పత్రిలో అడ్మిట్ కావాలని డాక్టర్ చెప్పారు. డాక్టర్ సూచన మేరకు ఆస్పత్రిలో బాబుని అడ్మిట్ చేశాం. ఆ మరుసటి రోజు రాత్రి ఆస్పత్రిలో పని చేస్తున్న నర్సు బాలునికి టీకా ఇవ్వగా అతనికి జ్వరం 107 డిగ్రీల జ్వరం వచ్చిందని తెలిపారు. దీంతో ట్రీట్మెంట్ కాసేపు ఆపారు. పరీక్షించిన డాక్టర్ మెరుగైన వైద్యం కోసం శనివారం ఉదయం 3: 30 గంటల ప్రాంతంలో రిచ్ చిల్డ్రన్ ఆస్పత్రికి డాక్టర్ తో సహా బాలున్ని ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ వెంటిలేట ర్ పై చికిత్స అందించారు. చికిత్స పొందుతూ బాలుడు మృతి చెందారు. బాలుని మృతి సభ్యులు అగ్రహం వ్యక్తం చేశారు. వైద్యుడి నిర్లక్ష్యం వల్లే బాలుడు చనిపోయాడని కుటుంబ సభ్యులు అశ్వత్ పిల్లల హాస్పిటలో ఆందోళన రేపట్టారు. బాలుడి మృతికి కారణమైన వైద్యుడిని శిక్షించి తమకు న్యాయం చేయాలన్నారు. అయాన్స్ మృతితో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. విషయం తెలుసుకున్న సిద్ధిపేట వన్ టౌన్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని బాలుని కుటుంబ సభ్యులను సముదాయించారు. డెంగ్యూ తోనే బాలుడు మృతి.... – డాక్టర్ మనోహర్ బాలునికి ఆస్పత్రిలో చేరినప్పటి నుండి ప్రత్యేక శ్రద్ధతో చికిత్స అందిస్తున్నాం. అతనికి రెండు రకాల డెంగ్యూ వైరస్ లు అటాక్ అయ్యాయి. డెంగ్యూలో ఎన్సెఫాలిటిస్, ఎన్నెపలోపతి అనే రెండు వైరస్ లు అటాక్ కావడం వల్ల అతని మెదడు పై ఎఫెక్ట్ పడింది. ఇలాంటివి వందలో ఇద్దరు, ముగ్గురికి వస్తుంటాయి. మెదడు మీద ప్రభావం చూపడం వల్లనే బాలుడు చనిపోయాడు. ఇందులో తనది గాని, ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యం గాని ఏమి లేదు. బాబు ఆరోగ్యం కాపాడేందుకు వెంటిలేటర్ చికిత్స కోసం తానే మరో ఆస్పత్రికి తీసుకెళ్లా. అక్కడ నాలుగైదు చికిత్స అందిందాం. అయినా బాబు ప్రాణాలు దక్కలేదు. ఇందులో తమ తప్పేం లేదు అని డాక్టర్ మనోహర్ తెలిపారు

# చేగుంటలో తీవ్ర కరెంటు కొరత.

- అరగంటకోసారి కరెంటు తీసివేత.
- కరెంటు పోతే రెండు గంటలైనా తిరిగి సరఫరా చేయరు.
- ఇది చేగుంట విద్యుత్ అధికారుల పరిస్థితి.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 24: మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో తీవ్ర విద్యుత్ కోత ఉంది. అధికారులు ప్రతిరోజు కరెంటు సుమారు పదిసార్లు తీసివేస్తూ, వేస్తుంటారు. సమస్య ఏమిటో ఎవరికీ తెలియదు. దీంతో చేగుంట ప్రజలను అధికారులు మమ్ములను ఏమి చేయాలని విద్యుత్ అధికారులు హుకుం తో ఉన్నారు.అమాయకులుగా చూస్తున్నారు. కనీసం విద్యుత్ ఎందుకు పోయిందని అడిగే నాధుడే కరువయ్యాడు. ఒకవేళ ఎవరైనా అడిగితే ఫలానా వద్ద, ఫలానా వార్డులో చిన్న ప్రాబ్లం ఉందని తప్పించుకుంటున్నారు అని ప్రజలు తెలిపారు. మండల కేంద్రంలో ఎలా ఉంటే పరిస్థితి చేగుంట ప్రజలు అర్థం చేసుకోవాలని, వచ్చే చలికాలం, ఎండాకాలం కరెంటు ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. కొన్ని మండలాలలో కనీసం అరగంట పాటు కూడా కరెంటు ఫోన్ పరిస్థితి ఉంది. మరి చేగుంట పట్టణంలో ఈ కరెంటు తీసివేతలు ఎందుకని ప్రజలు ఆరనిస్తున్నారు. కరెంటు విషయంలో ట్రాన్స్కో అధికారులను సెల్ ఫోన్ ద్వారా అడుగుదామని ఫోన్ చేస్తే అధికారులు స్పందించలేరు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ సిద్దిపేట వారిచే జాతీయ జెండా, బహుమతులు, గ్లాసుల పంపిణీ




దుబ్బాక:ఆగస్టు24,(తెలంగాణ కెరటం) సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిద వ వార్డు లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధర్మాజీపేటలో లయన్స్ క్లబ్ ఆఫ్ సిద్దిపేట వారు గత నెల 23న కార్గిల్ విజయ్ దివస్ ను పురస్కరించుకొని చిత్రలేఖనము మరియు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగినది. ఇట్టి పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ సిద్దిపేట ప్రెసిడెంట్ లయన్ వెటరన్ శ్రీ డి జోజి బహుమతుల ప్రధానం కావించారు. అదేవిధంగా పాఠశాలల్లో నూతనంగా చేరినటువంటి విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న అల్పాహారమైన రాగిజావను సేవించుటకు కావలసినటువంటి స్టీల్ గ్లాసుల పంపిణీ కార్యక్రమాన్ని కూడా వారు కొనసాగించారు. ఎయిర్ ఫోర్స్ లో పనిచేసి రిటైర్ అయిన శ్రీ జోజి తమ గుర్తుగా, విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించే విధంగా స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలకు అందమైన జాతీయ జెండాను బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కె వెంకట కృష్ణమాచారి, డి కృష్ణమూర్తి, ఆర్ శ్రీనివాస్ రెడ్డి, కే శ్రీకాంత్, బి నరేష్, పి బాలకృష్ణ, ఆర్ పద్మావతి, యం అశోక్, వి శైలజ, సి హెచ్ చంద్రశేఖర్ మరియు సి ఆర్ పి టి నవీన్ కుమార్ పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులు కార్మిక శాఖలో తమ పేరు నమోదు చేసుకొని లబ్ధి పొందాలని జిల్లా కలెక్టర్ ఆశీస్ సాంగ్వాన్



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 24: శనివారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశం మందిరంలో భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమంపై జిల్లా స్థాయి అధికారుల సమన్వయ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కార్మిక చట్టం ప్రకారం భవనం మరియు ఇతర నిర్మాణాలు జరుగుతున్నప్పుడు వాటి నిర్మాణానికి అయ్యే వ్యయం విలువలో ఒక శాతం సెస్ వసూలు చేసి కార్మిక శాఖకు సమర్పించాలని అన్నారు. అదేవిధంగా చట్ట ప్రకారంగా ప్రభుత్వ అధికారులు ఎవరైతే పనుల నిర్ణయించేవారు నిర్మాణమునకు అనుమతులు ఇచ్చే అధికారులు ఒక శాతం లేబర్ చెస్ వసూలు చేసి కార్మిక సంక్షేమ బోర్డుకు జమ చేయాలని అన్నారు. ఈ విధంగా వసూలు చేసిన సెస్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల యొక్క సంక్షేమం కోసం ఉపయోగించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్క భవన నిర్మాణ కార్మికులు కార్మిక శాఖ యందు 110 రూపాయలు చెల్లించి పేరు నమోదు చేసుకోవాలని తద్వారా వారు అనేక బెనిఫిట్స్ పొందుతారని తెలిపారు. నమోదు అయిన వారు సహజ మరణం పొందితే 1 లక్ష 30 వేల రూపాయల వరకు, ప్రమాదవశాత్తు మరణము పొందుతే 6 లక్షల 30 వేల రూపాయల వరకు వారి కుటుంబం లబ్ధి పొందవచ్చని, పాక్షికవైకల్యం కలుగుతే 3 నుంచి 5 లక్షల రూపాయల వరకు పొందవచ్చని అన్నారు. కార్మికుని కుమార్తె వివాహం కు 30 వేల రూపాయలు మరియు ప్రసూతి సహాయ పథకాలకు 30 వేల రూపాయల వరకు పొందవచ్చని అన్నారు. జిల్లా అధికారులు వారి వారి శాఖలలో నిర్మాణ పనులు జరిగినప్పుడు పని ప్రదేశాలను పరిశీలించి కార్మికులకు అవగాహన కల్పించి కార్మిక శాఖలో కార్మికుల నమోదు జరిగేటట్టుగా చూడాలని ఆదేశించారు. కార్మిక శాఖ అధికారులు పని ప్రదేశాలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి కార్మికులను నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ శ్రీనివాస్ రెడ్డి, సహాయ కార్మిక కమిషనర్ కోటేశ్వర్లు, సిపిఓ రాజారాం, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి, అన్ని ఇంజనీరింగ్ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన లిటిల్ ఫ్లవర్ ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు




తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,24 : కోరుట్ల పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ లో శనివారం నిర్వహించిన ముందస్తు శ్రీ కృష్ణాస్టామి వేడుకలు ఎంతగానో అలరించాయి. ఈ సందర్భంగా పాఠశాల ఫౌండర్, మేనేజింగ్ డైరెక్టర్ తుమ్మనపెల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కృష్ణుని జన్మదినోత్సవాన్ని జన్మాష్టమి అంటారని, గోకులంలో పెరగడంతో గోకులష్టమి అని అంటారని తెలిపారు. విద్యార్థులకు కృష్ణుని బాల్యం గురుంచి వివరిస్తూ శ్రీ కృష్ణుడు జన్మించిన అష్టమి తిధికి ఒక విశిష్టత ఉందని, దేవకీకి ఎనిమిదో సంతానంగా ఎనిమిదో నెల గర్భవతిగా ఉన్నపుడు శ్రీ కృష్ణుడు జన్మించాడని వివరించారు. విద్యార్థిని, విద్యార్థులు కృష్ణుడు, గోపిక వేశాధారణలతో అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరెస్పాండెంట్ తుమ్మానపెల్లి మనోజ్ కుమార్, ప్రిన్సిపాల్ సిరికొండ గంగాధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ దేవాలయంలో అమ్మ వారిని సందర్శించి అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించిన



దుబ్బాక:ఆగస్టు24,(తెలంగాణ కెరటం) సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పెద్దగుండవెల్లి గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం ను శనివారం రోజున సందర్శించి అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదం తీసుకొని దుబ్బాక నియోజకవర్గం ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని,పాడి పంటలతో ప్రతి ఇంట సంతోషంతో ఉండాలని అమ్మవారిని దర్శించుకున్నట్లు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లమ్మ దేవాలయం చైర్మన్ తాళ్ళ మల్ల రెడ్డి,పూజారి యాడారం నాగరాజు,లత,ఏఎంసీ మాజీ డైరెక్టర్ సంజీవరెడ్డి,మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, సీనియర్ నాయకులు కొత్త దేవి రెడ్డి, జర్నలిస్ట్ యడారం భాస్కర్ గౌడ్,పంజా మల్లేశం,ఇందురు భాస్కర్,కొండ యాదగిరి,గౌటి రవి, పరికి బాలా గౌడ్, జడల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నారాయణ స్కూల్ లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,24 : జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని శ్రీ నారాయణ స్కూల్ లో శనివారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థులు చిన్ని కృష్ణులు, గోపికల వేషధారణలతో నృత్యాలు చేస్తూ అందరినీ అలరించారు. చిన్ని కృష్ణుని వేషధారణలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఉట్టి కొట్టడానికి పోటీ పడ్డారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీమతి జ్యోతిర్మయి మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలు విద్యార్థులకు నేర్పించాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఒకేసారి నాలుగు ఫోన్లు అప్పగింత

–సిఈఐఆర్ పోర్టల్ లో రిజిస్టర్ చేసి ఫోన్లని గుర్తించి వాటిని ఇతర ప్రదేశాల నుండి రికవరీ చేసి బాధితులకు అందజేసిన

–దుబ్బాక ఎస్సై గంగరాజు




దుబ్బాక:ఆగస్టు24,(తెలంగాణ కెరటం) పోగొట్టుకున్న మొబైల్ ఫోన్స్ ని గుర్తించి దుబ్బాక ఎస్సై గంగరాజు శనివారం రోజున బాధితులకు అప్పగించారు. దుబ్బాక మండలం రామక్కపేటకు చెందిన స్వామి, లచ్చపేటకు చెందిన యాదవ రెడ్డి, డబల్ బెడ్ రూమ్ కి చెందిన శంకర్, మల్లాయిపల్లి కి చెందిన కనకరాజు ఫోన్లు పోగొట్టుకున్నామని దుబ్బాక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఫిర్యాదును నమోదు చేసుకుని దానిని సిఈఐఆర్ పోర్టల్ లో రిజిస్టర్ చేసి ఫోన్లని గుర్తించి వాటిని ఇతర ప్రదేశాల నుండి రికవరీ చేసి బాధితులకు దుబ్బాక ఎస్సై గంగరాజు మరియు కానిస్టేబుల్ అమరేందర్ అప్పగించారు.

# ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాన్ని పునః ప్రారంభించిన అడిషనల్ కలెక్టర్

**– అడిషనల్ కలెక్టర్ గరీమ అగ్రవాల్ (లోకల్ బాడీస్)**





తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి సిద్దిపేట పట్టంలోని 6 వ వార్డులోని వీధి కుక్కల జనన నియంత్రణ కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ గరిమ అగ్రవాల్ ,చైర్ చైర్ పర్సన్ మరియు వైస్ చైర్మన్ కౌన్సిలర్ పునః ప్రారంభించటం జరిగింది. రాష్ట్రంలో ప్రతి మున్సిపాలిటీలో ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రం తప్పనిసరిగా ఉండాలన్న రాష్ట్ర ప్రభుత్వం %డ% సిడిఎంఏ గారి ఆదేశాలమేరకు ఈరోజు యానిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాన్ని పునః ప్రారంభించటం జరిగిందన్నారు. వార్డులలో ఉన్నటువంటి వీధి కుక్కలను పట్టుటకు ఒక ప్రత్యేక వాహనం ఉంటుందని అట్టి వాహనంలో కుక్కలను తీసుకువచ్చి వీధి కుక్కల జనన నియంత్రణ జరిపిన అనంతరం వాటిని గుర్తించుటకై వాటి చెవి భాగంలో కొద్దిగా కత్తిరించటం జరుగుతుందని తద్వారా వాటిని గుర్తించవచ్చున్నారు. ఆపరేషన్ చేసిన అనంతరం వాటిని గదిలో భద్రపరచి వాటిని మరల ఎక్కడయితే కుక్కలను పట్టడం జరిగిందో అక్కడనే వదిలేయటం జరుగుతుందన్నారు.కుక్కలను భద్రపరిచే గదికి వాటి వివరాలు అనగా కుక్కలను పట్టుకువచ్చిన తేది,ఆడ/మగ,వార్డు నంబర్ వంటి వివరాలను వ్రాసి ఉంచుతారు. సిద్దిపేటలో ఉన్నటువంటి ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రంలో మిగతా మున్సిపాలిటీలు (గజ్వేల్,దుబ్బాక, చేర్యాల,హుస్నాబాద్) సైతం ఎం ఓ యు (మెమొరాండం ఆఫ్ అండర్ స్టాండింగ్) సైతం చేసుకోవడం జరిగిందన్నారు. శస్త్ర చికిత్స చేసిన అనంతరం వాటిని 3 రోజుల వరకు విశ్రాంతి అందచేసి వదులుతామన్నరు.సిద్దిపేట పట్టణంలో వీధి కుక్కల బెడద అధికంగా ఉందని పలుమార్లు ఫిర్యాదు రావడంతో ఈరోజు వీధి కుక్కల జనన నియంత్రణ కేంద్రాన్ని పునః ప్రారంభించడం జరిగింది. మున్సిపల్ పాలక మండలి మరియు ఎనిమల్ వెల్ఫేర్ సొసైటీ సంయుక్తంగా వీధి కుక్కలకు సంతాన నియంత్రణ శస్త్ర చికిత్సలు రేబిస్ సోకకుండా టీకాలు చేయు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. సిద్దిపేట పట్టణంలో ఎక్కడైనా అపాయకరమైన వీధి కుక్కలు ఉన్నట్లయితే వాటి సమాచారాన్ని మున్సిపల్ సిబ్బందికి తెలియపరచాలన్నారు.సిద్దిపేట పట్టణ ప్రజలు సైతం ఇళ్లలో పెంచుకునేటటువంటి పెంపుడు కుక్కలకు సమయానికి డి వార్మింగ్ మరియు క్రమం తప్పకుండా టీకాలు వేయించాలన్నారు. అనంతరం ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రంలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు,మున్సిపల్ ఏ ఈ లు,సానిటరీ ఇన్స్పెక్టర్ లు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న స్వామిని దర్శించుకున్న మునిసిఫ్ మెజిస్ట్రేట్



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 24 : కొమురవెల్లి మల్లికార్జున స్వామిని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని పల్నాడు జిల్లా నరసరావుపేటకు చెందిన మొదటి అదనపు మున్సిఫ్ మెజిస్ట్రేట్ ప్రవల్లిక శనివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. స్వామివారికి మొక్కులు చెల్లించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనాలు ఇచ్చి స్వామి వారి తీర్థప్రసాదాలను ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడుమహదేవుని మల్లికార్జున్, ఆలయ సూపరింటెండెంట్ శ్రీరాములు, ఆలయ ఇన్స్పెక్టర్ సిద్దయ్యలు ఉన్నారు

# పెరిగిన "కార్తీక అక్క తోబుట్టు" పాప



దుబ్బాక:ఆగస్టు24,(తెలంగాణ కెరటం) "కార్తీక అక్క తోబుట్టు" ఆడపిల్ల బరువు కాదు.ఆడపిల్ల బహుమానం. కార్తీక అక్క తోబుట్టు అనేది కార్తీక ఫౌండేషన్ ప్రారంభించిన ఒక గొప్ప కార్యక్రమం అన్నారు.దుబ్బాక నియోజకవర్గంలోని ప్రతి ఇంటిలో పుట్టే మొదటి ఆడబిడ్డకు 5000/– రూపాయల ఫిక్స్డ్ డిపాజిట్ బాండ్ అందించడం జరుగుతుంది అని తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కార్తీక అక్క తోబుట్టు అనే కార్యక్రమం ప్రారంభించి ఇప్పటికీ సుమారు 13 నెలలు పూర్తి చేసుకుంది. ఇందులో భాగంగా పోయిన సంవత్సరం జూలై నెలలో సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పెద్దగుండవెల్లి గ్రామంలో ఒక కుటుంబానికి ఈ బాండ్ ఇవ్వడం జరిగింది [redacted]

# న్యాయ సలహా కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన లోక్ అదాలత్ చైర్మన్.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 24): నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ పట్టణంలో శనివారం లోక్ అదాలత్ చైర్మన్ మరియు జూనియర్ సివిల్ జడ్జి ఆర్ వి ఎస్ ఎస్ మిథున్ తేజ మండల న్యాయ సేవ అధికార సంఘము ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్నట్టి న్యాయ సలహా కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు.న్యాయమూర్తి వృద్ధులతో కలిసి వారి యొక్క యోగ క్షేమాలు కనుక్కొని వారికి ఆశ్రమంలో సదుపాయాలు ఎలా ఉన్నాయని మీకు భోజనం, ఆరోగ్య సదుపాయాలు అందుతున్నాయా అని వారితో అడిగి తెలుసుకున్నారు. న్యాయమూర్తి ఆర్.వి.యస్.యస్. మిథున్ తేజ వృద్ధులతో మాట్లాడుతూ లోక్ అదాలత్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో ఏర్పాటు చేసిన న్యాయ సలహా కేంద్రం ప్రతి శనివారం పని చేస్తుందని, దాని ద్వారా మీ సమస్యలను మేము తెలుసుకుంటామని, మీకు కావాలనుకుంటే సౌకర్యాలు, సదుపాయాలు విచారిస్తామని, మీ సమస్యలు ఏవైనా ఉంటే వాటి పరిష్కారం దిశగా మా క్లినిక్ మీకు సహాయపడుతుందని తెలిపారు. అనంతరం న్యాయమూర్తి వృద్ధులకు పండ్లు పంపిణీ చేసారు. న్యాయమూర్తి వెంట లోక్ అదాలత్ సిబ్బంది భోగ హరికృష్ణ, పారా లీగల్ వాలంటిరు డి. మధుసూదన్, ఆశ్రమ నిర్వాహకులు కృష్ణ మోహన్, అర్జున్ గౌడ్, ఆశ్రమ సిబ్బంది ఉన్నారు.

## శ్రావణమాసం మూడో శనివారం సందర్భంగా వాదన్ కుంట ఆంజనేయస్వామి ఆలయనికి భారీగా తరలివచ్చిన భక్తులు



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి (ఆగస్టు24) వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలం గోకాఫసాల్.వాద్ గ్రామంలో వాదన్ కుంటా ఆంజనేయస్వామి దేవాలయంలో శ్రావణమాసం మూడవ శనివారం సందర్భంగా భారీ ఎత్తున భక్తులు తరలి వచ్చి ఆంజనేయ స్వామి వారికి అక్కడే ప్రసాదం వండి స్వామివారికి సమర్పించారు కర్ణాటక తెలంగాణ మహారాష్ట్ర నుండి భక్తులు వచ్చారని ఆలయ అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ప్రతి ఏడాది శ్రావణమాసం మూడవ శనివారం వచ్చి తమ ముడుపులోని చెల్లిస్తారని ఆలయాచకులు రాధాకృష్ణ జోషి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నరసింహారెడ్డి బుర్రి గోపాల్ భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సమగ్ర కులగణన చేయాల్సిందే



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 24: జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో నీల నాగరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కులగణన చేస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.సమగ్ర కులగణన చేసి బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచాలి అని,కామారెడ్డి బీసీ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలనిఅన్నారు.కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచిన బీసీ జనగణన విషయమై ఇప్పటి వరకు ప్రభుతం స్పందన లేదని విమర్శించారు. కులగణన వెంటనే చేయకపోతే ప్రభుత్వం గద్దె దింపే వరకు పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.కులగణన చేపట్టి రిజర్వేషన్లు పంచకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంబీసీ సంఘం జిల్లా అధ్యక్షులు మఠం విజయ్ కుమార్, టౌన్ అధ్యక్షులు మాయా ప్రసాద్,జిల్లా ప్రధాన కార్య దర్శి మహేష్, దయాకర్, నాయకులురమేష్, నరేష్ , ప్రవీణ్, రాజేందర్, యోగేష్, ప్రశాంత్, శ్రీధర్, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి వార్షికోత్సవ ప్రత్యేక పూజలు



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 24: స్థానిక శ్రీ అయ్యప్ప స్వామి, అన్నపూర్ణ విశాలాక్షి సమేత కాశీ విశ్వనాథ స్వామి, శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో ఆలయ సప్తమ వార్షికోత్సవం సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఏడు గంటల 45 నిమిషాలకు గణపతి పూజ, పుణ్యాహవాచనం, కలశ స్థాపన, మంటపారాధన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ప్రతిష్ట దేవతామూర్తులకు, ఉత్సవమూర్తులకు పూర్ణాభిషేకం, విశేషాలంకరణ పూజలు అగ్ని ప్రతిష్ట, గణపతి హెూమం, రుద్ర హెూమం, బిల్వార్చన, పుష్పార్చన కార్యక్రమం అనంతరం మంగళహారతి మంత్రపుష్పం నిర్వహించారు. పూర్ణాహుతి, కలశోద్వాసన, మహదాశీర్వచనం అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగింది. రాత్రి 7 గంటలకు మహా హారతితో పాటు శ్రీ అయ్యప్ప స్వామి భజన మండలి వారిచే భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శబరి గిరిష సేవా సమితి సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రసమయన్నను విమర్శించే నైతికత కాంగ్రెస్ నాయకులకు లేదు

### – బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు లింగాల లక్ష్మణ్



తెలంగాణ కెరటం బెజ్జంకి ప్రతినిధి ఆగస్టు 24 : మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ పై కాంగ్రెస్ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు లింగాల లక్ష్మణ్ అన్నారు. ఈ సందర్బంగా లింగాల లక్ష్మణ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కు రుణమాఫీ జరిగిన దృష్ట్యా ఆయనకు రేషన్ కార్డ్ ఉందని, రాష్ట్రంలో చాలా మంది రైతులు రుణమాఫీ కాలేదని వ్యవసాయ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నారని, రేషన్ కార్డ్ లేదని, పేరు తప్పుగా నమోదు అయ్యిందని, సవాలక్ష కొర్రీలు పెడుతున్న తరుణంలో ఎమ్మెల్యే గారికి రేషన్ కార్డ్ ఉండడం వల్ల, ఆయనకు రుణమాఫీ అయ్యిందని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారే తప్ప వ్యక్తిగత విమర్శలు చేయలేదన్నారు. వ్యక్తిగత వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ నాయకుల విజ్ఞతకే వదిలేస్తున్నామని, కొందరు నాయకులు రాజకీయంగా, ఆర్థికంగా బిఆర్ఎస్ పార్టీలో ఎదిగి పార్టీ పదవులు, ప్రజా ప్రతినిధులు, చైర్మన్లు అయ్యారని, పార్టీ పెట్టిన బిక్షతో ఎదిగి నేడు రసమయన్నను విమర్శించడం తగదని, ఇకనైనా ప్రతిపక్షాలు ఏదైనా చెప్తే బాధ్యతయుతంగా స్వీకరించలే తప్ప వ్యక్తిగత దూషణలు సరికాదన్నారు. అదేవిధంగా మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు కార్యాలయంపై దాడి హేయమైన చర్య అని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా, ఇకనైనా ప్రజల సంక్షేమం కోసం పాటుపడాలని కోరారు.

## రైతుల నిరసన ధర్నాకు తరలి వెళ్లిన బద్దం వాడ సంఘం రైతులు



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 24 : నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రానికి చెందిన బద్దం వాడ రైతు సంఘ సభ్యులు రైతు ఐక్య కార్యాచరణ కమిటీ పిలుపుమేరకు శనివారం రోజు ఉదయం మోర్తాడ్ నుండి ఆర్మూర్ కు తరలివెళ్లి ఆర్మూర్ లో జరిగిన ధర్నా, ఆందోళన నిరసన కార్యక్రమంలో పాల్గొని విజయవంతంకు కృషి చేశారు.

## జాతర మహెూత్సవ పూజ కార్యక్రమాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి




తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి (ఆగస్టు24) కొడంగల్ నియోజకవర్గం కోత్తపల్లి మండలం భునీడ్ గ్రామంలోని ఆంజనేయ స్వామి జాతర లో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొనీ. అనంతరం మద్దూర్ మండలం దొరేపల్లి గ్రామంలోని గండి హనుమాన్ జాతర లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## పరిగి కృష్ణవేణి టాలెంట్ హై స్కూల్ శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా



తెలంగాణ కెరటం, పరిగి: పరిగి మండల్ పరిధిలో కృష్ణవేణి టాలెంట్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు విద్యార్థులు కృష్ణుడి గోపికల వేషాధారణలో ముసబై ఆకట్టుకున్నారు ఆకట్టుకున్నారు. పాఠశాల ఆవరణంలో విద్యార్థులు ఉట్టి కొట్టి ఉత్సాహంతో పండగను జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆదేశానుసారం సి.యం సహాయ నిధి చెక్కును అందజేసిన కాంగ్రెస్ నాయకులు.



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా తాండూర్ ప్రతినిధి 25 తాండూర్ నియోజకవర్గం పెద్దెముల్ మండలం బండమీదిపల్లి గ్రామానికి చెందిన పోచారం బాల్ రాజ్ పెంటప్పకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.1,50,000/- ఎల్ఓసి చెక్కును అందించిన బండమీదిపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లప్ప మాజీ సర్పంచ్,రాంచందర్,బి.రాములు, జి.పరమేశ్వర్,బి.మల్లేషం తోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీనాయకులుపాల్గొన్నారు...

## కేటీఆర్ చేసినన్ని తప్పులు ఎవరూ చేయలేదు : ఎంపీ రఘునందన్.



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిధి 25 బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై మెదక్ ఎంపీ రఘునందన్ రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మున్సిపల్ మంత్రిగా కేటీఆర్ చేసినన్ని తప్పులు ఎవరూ చేయలేదని ఆరోపించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. నాగార్జునకు చెందిన %చీ% కన్వెన్షన్‌ను కూలగొట్టాలని 2014లోనే హైకోర్టు ఉత్తర్వులిచ్చిందని.. కానీ అప్పుడు పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం కూలగొట్టలేదన్నారు. చెరువులు ఎక్కడెక్కడ కబ్జా అయ్యాయో పదేళ్లు అధికారంలో ఉన్న కేటీఆర్‌కు తెలియదా? అని రఘునందన్ ప్రశ్నించారు. ముందుగా బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన అక్రమ నిర్మాణాలను హైడ్రా కూలగొట్టాలని రఘునందన్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు పరస్పరం తిట్టుకుంటూ కాలం గడుపుతున్నారని రఘునందన్ విమర్శించారు...

# అధికారులు సమన్వయంతో పనిచేయండి ఐఏఎస్ అధికారి మనీకా రాజ్



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి మాణికా రాజ్ (ఐఏఎస్) అన్నారు. శనివారం కొడంగల్ లోని కడ కార్యాలయంలో నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్,వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్, నారాయణపేట, వికారాబాద్, ఎస్పీలు, అదనపు కలెక్టర్ లతో గ్రీవెన్స్ పై సమీక్ష నిర్వహించి వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు ఎన్ని గ్రీవెన్స్ వచ్చాయని ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. చార్ట్ ప్రకారం జవాబు ఇవ్వాలని టైం ప్రకారం పనులు చేయాలని సూచించారు. వారానికి మూడు రోజులు జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు. టీ హబ్ ద్వారా ఎన్ని టెస్టులు చేశారని డీఎం అండ్ హెచ్ఓ ను ప్రశ్నించారు. అలాగే విద్యుత్ శాఖలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులకు వెంటనే పరిష్కారం చూపాలని తెలిపారు. ప్రతి దరఖాస్తుకు న్యాయం చేయాలని ఆదేశించారు. మన ఊరు మనబడి పనులపై డీఈవో కు పలు సూచనలు చేశారు. పోలీసు శాఖ గురించి నారాయణ పేట ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ సివిల్ కేసులు ఉన్నాయని, వాటిని పరిష్కరిస్తామని సిఎం కార్యదర్శి కి తెలిపారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ గరిమా నరుల,అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి,అడిషనల్ కలెక్టర్లు సుధీర్, లింగయ్య నాయక్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి,నారాయణపేటకు చెందిన జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు



తెలంగాణ కెరటం ఆగష్టు 24 దర్మపురి నియ్జెజక వర్గ ప్రథినిది శ్రీకృష్ణుని ఆరాధించిన వారు నిత్యం శుభఫలాలు పొందడమే కాకుండా ఆరోగ్యకరమైన జీవితాన్ని పొందుతారని జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రం లోని శ్రీ చైతన్య స్కూల్లో ముందస్తు శ్రీ కృష్ణాష్టమి వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించినటువంటి సంబరాలకు హాజరైన నాయకులు ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వాలన చేసి శ్రీకృష్ణుని విగ్రహానికి వేదమంత్రాల మధ్య ఘనంగా పూజ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కృష్ణాష్టమి పండుగ యువతలో చాలా ఉత్సహాన్ని నింపుతుందని మరియు ఆనందోత్సవాల మధ్య నిర్వహింపబడేదని చెప్పారు. ప్రతి ఒక్కరు సోదర భావం మరియు భక్తి భావంతో ఉండాలని, పలు పూజా కార్యక్రమాలను సాంప్రదాయబద్ధంగా చేపట్టి భగవంతుని ఆశీస్సులు పొందాలని సూచించారు. శ్రీకృష్ణుడు ఉద్భవించినటువంటి శ్రీకృష్ణాష్టమిని మన దేశంలోనే కాకుండా యావత్ ప్రపంచంలో కోలాహాలంగా నిర్వహించడం జరుగుతుందని తెలుపుతూ ఉత్సాహానికి ఆప్యాయతకు మారుపేరుగా నిలుస్తున్న శ్రీకృష్ణాష్టమి అత్యంత భక్తిశ్రద్ధలతో కుటుంభసభ్యులతో ఆనందోత్సవాల మధ్య నిర్వహిస్తారని చెప్పారు.

విద్యార్థుల్లో భక్తిభావాలను పెంపొందించడానికై మరియు చారిత్రాత్మకమైన శ్రీకృష్ణుని చరిత్ర తెలియజేయాడానికై పాఠశాలలో నేడు ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించడం జరిగినదని ప్రత్యేకంగా శ్రీకృష్ణుడికి ఇష్టమైన పలు నైవేద్యాలను సమర్పించారు. సుమారు 100 మంది విద్యార్థులు శ్రీకృష్ణుని గోపికల వేషాధారణలతో విచ్చేసి పండుగ వాతవర్ణాన్ని రెట్టింపు చేశారు. విద్యార్థులు ప్రదర్శించినటువంటి నందగోపాల ఓ నందగోపాల నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బిడారి సతీష్ ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ వినతిపత్రం పరిగి సిడిపిఓ కు



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా 25 సిఐటియు జిల్లా కార్యదర్శి పి రామకృష్ణ మాట్లాడుతూ : మినీ నుండి మెయిన్ అయిన అంగన్వాడీ టీచర్లకు జులై నెల వేతనాలు మెయిన్ టీచర్లతో సమానంగా పూర్తి వేతనం వెంటనే చెల్లించాలని,2024 మార్చి,ఏప్రిల్ నెలల్లో పెండింగ్ లో ఉన్న 2 నెలల వేతనం తక్షణమే చెల్లించాలని కోరుతూ. జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్తెలియజేస్తున్నాము. కానీ ఇదే సమయంలో బాధాకరమైన అంశం ఏమిటంటే, మినీ నుండి మెయిన్ అయిన అంగన్వాడి టీచర్స్ కు మళ్లీ పాత వేతనాలే వేయడం వలన మినీ నుండి మెయిన్ అయినా అంగన్వాడీ టీచర్లు తీవ్రమైన మనోవేదనకుగురవుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో అనేక పోరాటాల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం మినీ టీచర్లను మేం చేసింది ఈ సంవత్సరం 2024 జనవరి 1 నుండి మెయిన్ అంగన్వాడీ టీచర్స్ గా గుర్తిస్తూ నియామక పత్రాలను రాష్ట్ర ప్రభుత్వం అందజేసింది. అయితే గుర్తించిన అనంతరం మార్చి,ఏప్రిల్ రెండు నెలల వేతనాలు పూర్తి వేతనం కాకుండా మళ్లీ పాతవేతనమే అంటే మినీ టీచర్ల వేతనమే ప్రభుత్వం చెల్లించింది. ఈ అంశాన్నిగతంలోనేమాయూనియన్ ఆధ్వర్యంలరాష్ట్ర ప్రభుత్వానికి వెంటనే తెలియజేశాం.

# ఒంటి హనుమాన్ ను దర్శించుకున్న నంద్యా నాయక్ తండా గ్రామస్తులు.



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి (ఆగష్టు24) కొడంగల్ నియోజకవర్గం నారాయణపేట జిల్లా, మద్దూరు మండలం పల్లెర్లల గ్రామ శివారులో గల ఒంటి హనుమాన్ , ఆంజనేయ స్వామి ని దౌల్తాబాద్ మండలం నంద్య నాయక్ తండా గ్రామస్తులు ఈరోజు శనివారం ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నంద్యా నాయక్ తండ గ్రామ పెద్దలు మాట్లాడుతూ, 500 వందల సంవత్సరల క్రితం తమ పూర్వికులు ఆవుల మందలు తప్పిపోవడంతో పల్లె పల్లెలో గ్రామ గ్రామాల్లో తిరిగిన తన ఆవుల మంద జాడ ఎక్కడ తెలవపోవడంతో మనస్థాపం చెంది బాధలో ఉన్న సమయంలో పల్లెర్ల గ్రామ శివారులో గల ఒక చిన్న రాగి చెట్టు కింద ఒంటి హనుమాన్ ఆంజనేయ స్వామి విగ్రహం ఉంది . ఆ రాగి చెట్టును చుట్టుకొని ఆవుల మంద ఉండడంతో ఆ చెట్టు కింద ఆంజనేయస్వామి ని చూసి మా ఆవుల మందని ఆ స్వామి మమ్మల్ని దారి చూపించినాడు అని , సమ్య నాయక్ మొక్కుకున్నాడు. అప్పటినుండి తన ఎనిమిది మంది కుమారులకు ఒంటి హనుమాన్ ఆంజనేయ స్వామి వాళ్ళ మన ఆవుల మంద దొరికిందని , నేను నా వారసత్వం ఉన్నన్ని రోజులు ప్రతి ఏటా నాల్గవ శనివారం వచ్చి దర్శించుకుంటామని , మొక్కుకున్నారు . అప్పటినుంచి ఇప్పుడు వరకు ఏడు తరాల వారసత్వం ప్రతి ఏటా నాలుగవ శనివారం నాడు ప్రతి ఇంటింటి నుండి ఒక్కరు లేదా ఇద్దరు పురుషులు మాత్రమే వచ్చి పూజా కార్యక్రమం నిర్వహిస్తాము అని అన్నారు .అదేవిధంగా సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గం ఈ మందిరానికి ప్రభుత్వం అభివృద్ధి చేయాలని భక్తులు కోరుకుంటున్నామనీ అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యా నాయక్ తండా గ్రామస్తులు, జర్నలిస్టు రమేష్, నందు నాయక్, రాములు నాయక్,గణేష్ నాయక్, మోహన్ నాయక్, వాల్య నాయక్, బాలు , చంద్రయ్య గౌడ్, గంగయ్య గౌడ్, వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ సంజు నాయక్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ల దాస్ నగర్ ను గ్రామపంచాయతీ చేయాలని మంత్రులకు వినతి




తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 24: ప్రస్తుతం చేర్యాల మండలం వేచరేణి గ్రామములో ఉన్న ఎల్లదాస్ నగర్ ను ప్రత్యేక గ్రామపంచాయతీగా మార్చాలని కోరుతూ కొమురవెల్లి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క తో పాటు జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డిలకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి ఎల్లా దాసు నగర్ ప్రజల జిపి కోరికను తెలపడం జరిగిందని వారి సూచనల మేరకు మంత్రులకు వినతి పత్రాన్ని సమర్పించినట్లు తెలిపారు. ఈ విషయంలో మంత్రులు సానుకూలంగా స్పందించారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా నాయకులు పుర్మా ఆగం రెడ్డి, కౌన్సిలర్ ఆడెపు నరేష్, సనాది భాస్కర్, మంచాల చిరంజీవులు, పాల లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

## మక్తల్ లో ఘనంగా నాభి శిల సంవత్సరం పూర్తి.

- ఘనంగా పూజలు హారతులతో వేడుకలు.
- పాల్గొన్న మక్తల్ ఎమ్మెల్యే ఒకటి శ్రీహరి.

తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి. మక్తల్ పట్టణంలో నాలుగు స్థలములలో బొడ్రాయి ప్రతిష్టాపన చేసుకోవడం జరిగింది. అందుకు సంబంధించి ఈ సంవత్సరం కూడా మన మక్తల్ పట్టణంలో ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక పడమటి ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర సీతారామ కళ్యాణమంటములో మరొకసారి శ్రీ సీతారామతి అమ్మవారి యొక్క విగ్రహవారాధులు గణపతి పూజ నవగ్రహ పూజా కంకణబంధనం ఇవన్నీ చేసుకుంటూ అన్ని బొడ్రాయిలలో ఒకటి ఆంజనేయస్వామి దేవాలయము దగ్గర రెండవది చక్కెర అనుమప దేవాలయం నందు మూడవ మారుతీ నగర్ ఆంజనేయస్వామి స్వామి దేవాలయం నందు నాలుగవది బాల ఆంజనేయస్వామి దేవాలయం నందు జరుపుకోవడం జరిగింది ప్రతి చోట కూడా స్వామివారికి సంకల్పంతో శీతలమాత వారికి సంకల్పంతో చేస్తూ అభిషేకాలు పాలు పెరుగు తేనె చక్కెర పండ్లు పంచామృతము చేసుకుంటూ ఆ తర్వాత అలంకరణ చేసి ధూప దీప నైవేద్యం ప్రసాదాన్ని ఇవ్వడం జరిగింది. దృష్టి దోష పరిహారం కొరకు గుమ్మడికాయతో కూడా హారతి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు వాకిటి శ్రీహరి , బిజెపి రాష్ట్ర కార్యవర్గ



సభ్యులు కొండయ్య , శ్రీనివాస్ గుప్తా , మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి , మాజీ సర్పంచ్ భాగ్యచంద్రకాంత్ గౌడ్ , సూర్యనారాయణ గుప్తా ,కర్ని స్వామి మధుసూదన్ రెడ్డి , దేవరటి నరసింహ రెడ్డి , డాక్టర్ శ్రీరామ్ , నీలప్ప అడ్వకేట్ దత్తు , మల్లికార్జున్ , రాజశేఖర్ రెడ్డి , లక్ష్మణ్, ఆంజనేయులు, సత్యనారాయణ నాగప్ప ,అంబదాస్ ,రమేష్ , వెంకటేష్ , హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగ సందర్భంగా పరిశుద్ధ కార్మికుల సేవలను అభినందిస్తూ చీరల పంపిణీ చేసిన మాజీ సర్పంచ్ శ్రీశైలం.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 24): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లింగాల మండలం దారారం గ్రామంలో బోనాల పండుగ సందర్భంగా గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సేవలను అభినందిస్తూ మాజీ సర్పంచ్ శ్రీశైలం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. దారారం గ్రామపంచాయతీ లో పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తూ,గ్రామ అభివృద్ధికి సేవలందిస్తున్న మహిళ కార్మికులకు గ్రామ మాజీ సర్పంచ్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,గ్రామ మాజీ సర్పంచ్ మూడవత్ శ్రీశైలం మాట్లాడుతూ గ్రామంలో ప్రధాన వీధులను ఊడిచి,శుభ్రపరచుతూ పర్యావరణ పరిరక్షణకు గ్రామపంచాయతీ మహిళ కార్మికులుపాటుపడుతున్నారని తెలిపారు.గ్రామంలోని వివిధ కాలనీల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుతూ, ప్రజలకు ఇబ్బంది కలగకుండా సేవలను అభినందించారు మహిళ కార్మికులకు చీరలను అందిస్తున్నట్టు తెలిపారు. గ్రామంలో పరిసరాల పరిశుభ్రతతోనే రోగాలు దూరమవుతాయని తెలిపారు.

## ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి.

- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్.
- డాక్టర్, వైద్య సిబ్బంది గైర్హాజర్ పై షోకాస్ నోటీస్లు జారీ చేయాలని డిఎంహెచ్ఓను ఫోన్ ద్వారా ఆదేశించిన కలెక్టర్.





తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (ఆగస్టు 24): ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఎల్ఆర్ఎస్ ( లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్) దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం తాడూర్ మండల కేంద్రంలోని శివారులో గల 401, 646 సర్వే నెంబర్ లలో బంగిరాల సునీత, ఈరోల్ల పకీరయ్య, ఈరోల్ల బాలప్ప, ఈరోల్ల వీరయ్య, వి నకులయ్య లు యజమానులు తన ప్లాట్ రెగ్యులరైజేషన్ కోసం ఆన్ లైన్ లో చేసుకున్న దరఖాస్తు ను ఆ స్థలం వద్ద ఎల్ఆర్ఎస్ యాప్ ద్వారా జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సదరు యజమానుల ప్లాట్ కు సంబంధించిన పత్రాల వివరాలను అధికారులతో అడిగి తెలుసుకున్నారు. రహదారికి ఎంత మేర విస్తీర్ణం ఉందని, కొలతలను కలెక్టర్ పరిశీలించాలని సూచించారు. అన్ని పత్రాలు సవ్యంగా ఉన్న వాటిని ముందుగా ఆమోదం కోసం ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. పత్రాలు సరిగా లేని వాటిని పెండింగ్లో ఉంచాలని సూచించారు.రెగ్యులరైజేషన్ కోసం యాప్ లో ఉన్న ఎంపికలను ఒక్కొక్కటిగా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ప్లాట్ రెగ్యులరైజేషన్ విషయంలో రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారుల నివేదికలను తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. మూడు శాఖల అధికారులు సమన్వయంతో ప్లాట్ రెగ్యులరైజేషన్ దరఖాస్తు కు పరిష్కారం చూపాలని, ఏమైనా అభ్యంతరాలు ఉంటే నిలిపి వేయాలని తెలిపారు. అనంతరం తాహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించి ధరణి సమస్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న 33 ధరణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని తహసీల్దారు ప్రమీలను ఆదేశించారు.అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి డాక్టర్ గత రెండు రోజుల నుంచి హాజరు కాలేదని తెలుపగా కలెక్టర్ వెంటనే డిఎంహెచ్ఓను ఫోన్ ద్వారా షోకాస్ నోటీస్ జారీ చేయాలని ఆదేశించారు.విధులకు హాజరుకాని వైద్య సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆయన డిఎంహెచ్వోను ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి రామ్మోహన్రావు, తహసిల్దార్ ప్రమీల, ఎంపీడీవో జ్యోతి పరిష్య, ఎంపీఓ బ్రహ్మచారి, కార్యదర్శి తదితరులు ఉన్నారు.

## వెల్గటూర్ మండల స్థాయి ఎస్ జి ఎఫ్ సమవేశం క్రీడ పోటీలు సెప్టెంబర్ లో నిర్వహిస్తారు : ఎంఈఓ జమునదేవి

తెలంగాణ కెరటం 24 ఆగష్టు దర్మపురి నియ్జోజక వర్గ ప్రథినిది జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల స్థాయి ఎస్ జి ఎఫ్ సమవేశం క్రీడ పోటీలను సెప్టెంబర్ 3 4 5 తేదిలలో నిర్వహిస్తారని మండల విద్యాఅదికారి జమునదేవి పేర్కోనట్లు మండల కన్వీనర్ పి డి ఆర్ భూమేష్ తెలిపారు క్రీడా పోటీలు తేది 03 సెప్టెంబర్ అండర్– 14 అండర్ – 17 బాలికల కబాడ్డీ కోకో వాలీబాల్ తేది 04 సెప్టెంబర్ నా అండర్ – 14 అండర్ – 17 బాలుర కబాడ్డీ కోకో వాలీబాల్ తేది5 సెప్టెంబర్ అండర్– 14 అండర్ –17 బాల బాలికలకు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించడం జరగునని భూమెష్ తెలిపారు ఈ కార్యక్రమంలో పిడి రాజ్ కుమార్ మహేష్ గంగాదర్ జెగన్ తదితరులు పాల్గోన్నారు

## పదర పోలీస్ స్టేషన్ను అకస్మికంగా తనిఖీ చేసిన డిఎస్పి.





తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 24): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పదర మండల కేంద్రాల్లో గల పోలీస్ స్టేషన్ శనివారం అచ్చంపేట డిఎస్పి ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు. విధిగా హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ఫిట్నెస్ లేని వెహికల్ నడపొద్దని, సూచించారు. మరియు సిబ్బంది యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ విధి నిర్వహణలో సక్రమంగా ఉండాలని సూచించారు. తర్వాత కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాల రాయల్ గండి సందర్శించి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు సైబర్ క్రైమ్ అవేర్నెస్ గురించి పలు సూచనలు ఇచ్చారు. ఎన్విరాన్మెంట్ గురించి మరియు కిచెన్ లోకి వెళ్లి ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. అక్కడ ఉన్న సిబ్బందికి ఆహారం శుభ్రంగా వండి విద్యార్థులకు అందజేయాలని సూచించారు. విద్యార్థుల నుంచి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

## పాము కరిచి బాలిక మృతి



తెలంగాణ కెరటం కౌడిపల్లి ప్రతినిధి ఆగస్టు 24 మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం బుజరంపేట గ్రామపంచాయతీ పరిధిలోని వెంకటాపూర్ బి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. వెంకటాపూర్ బి నివసిస్తున్న తొండ్రు వీరేశం భార్య స్వప్న ఒక కూతురు ఒక కుమారుడు ఉన్నారు. కూతురు వైష్ణవి అనే 12 సంవత్సరాల బాలిక ఇంట్లో నిద్రిస్తున్న క్రమంలో అర్ధరాత్రి పాముకాటుకు గురై మెదక్ హాస్పిటల్ తరలించి. అక్కడ చికిత్స పొందుతూ రాత్రి 2 గంటలకు మృతి చెందింది. దీంతో గ్రామంలో విషాదఛాయలు కలుముకున్నాయి

## పనేషనల్ ఉమెన్స్ రైట్స్ చీఫ్ గా ఎన్నికైన డాక్టర్. ఆడే. బ్యూలా జ్యోతి



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా 25 వివరాల్లోకివెళ్ళితేహైదరాబాద్లో శాంతి నగర్ కాలనికి చెందిన డాక్టర్ ఆడే బ్యూలా జ్యోతి అనే మహిళా సమాజంలోస్త్రీలపైజరుగుతున్న దాడులను ఉద్దేశించి స్త్రీలకొరకు వారధిగా తాను నిలబడి మహిళలకు రక్షణ కవచంగా వారి పక్షాన అండగా నిలబడాలనే తన ఆలోచనను నేషనల్ నింబుల్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఉ న్నతధికారులతోచర్చించినప్పుడుడాక్టర్ఆడేబ్యూలా జ్యోతికి ఉన్నా సామాజిక స్పృహనుబట్టి నేషనల్ ఉ మెన్స్ రైట్స్ చీఫ్ అఫైర్స్ గా ఎన్నుకొని నేషనల్ నింబుల్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ అధిష్టానం రోజునడాక్టర్ఆడేబ్యూలాజ్యోతికి ఉత్తర్వులు జారీ చేసినట్లు డాక్టర్ ఆడే బ్యూలా జ్యోతి మీడియాకు తెలిపారు. నేపథ్యంలోవారుమాట్లాడుతూ మహిళల రక్షణ కొరకు తన వంతుగా కృషి చేస్తానని పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, సమాజంలో మహిళా హక్కుల కొరకు తన గొంతుకను వినిపించుట కొరకు నాకు కలిపించిన ఇట్టి గొప్ప అధికృతనుబట్టి నేషనల్ నింబుల్హ్యూమన్రైట్స్ఫౌండేషన్ నేషనల్ చైర్మన్ డాక్టర్. సి. హెచ్. విజయ్ మోహన్ రావు గారికి, నేషనల్ డి.జి.సి.ఓ.ఓ. డాక్టర్.సి. హెచ్. ప్రవీణ్ రావు

## పేట లో నాలుగు గంటలు విద్యుత్ అంతరాయం.

నారాయణపేట, తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి. నారాయణపేట పట్టణంలో ఆదివారం ఉదయం 10 గంటల నుండి 2.గంట వరకు ఉప విద్యుత్ కేంద్రంలో 11. కె.వి. ఫీడర్ మరమ్మత్తు పనుల కారణంగా విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ మహమ్మద్ రఫీ తెలిపారు. సివిల్ –1 ఫీడర్ పరిధిలో బస్సు డిపో సాయివిజయ్ కాలనీ , సింగార్ బేస్ కాలనీ , సరాఫ్ బజార్, దర్గా ఏరియా, కుమ్మరి వాడి, దామరగిద్ద రోడ్, అగ్రహార్ పేట్ ఏరియా వస్తాయి,అలాగే యాదగిరి ఫీడర్ కింద యాదగిరి రోడ్డు ప్రతిభా కాలేజ్ బ్యాక్ సైడ్ ఏరియా శాతవాహన కాలనీ ఏరియా గురుకుల స్కూల్ సత్యనారాయణ టెంపుల్ ఏరియా పళ్ళ ఎక్లాస్పూర్ రోడ్డు వస్తాయి కావున విద్యుత్ వినియోగ దారులు మరియు వ్యాపారస్తులు అంతరాయానికి సహకరించాలని ఏఈ కోరారు.

## మతి స్థిమితం లేక తప్పిపోయిన యువకుడిని స్వగ్రామానికి తీసుకువచ్చేందుకు విశాఖ ట్రస్ట్ ఆర్థిక సహాయం






తెలంగాణ కెరటం 24 ఆగష్టు దర్మపురి నియ్జోజక వర్గ ప్రథినిది మతి స్థిమితం లేక తప్పిపోయి ప్రస్తుతం రాజస్థాన్ రాష్ట్రంలో ఉన్న యువకుడిని తీసుకువచ్చేందుకు విశాఖ ట్రస్ట్ చైర్మన్, చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి 10000 /– రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. వివరాల్లోకి వెళ్తే జగిత్యాల జిల్లా దర్మపురి నియ్జోజక వర్గం ధర్మారం మండలం గోపాల్ రావుపేట గ్రామానికి చెందిన రెండ్ల రాజయ్య లక్ష్మి దంపతులకు ఇద్దరు కుమారులు. చిన్న కుమారుడు రాజశేఖర్ (28) పదవ తరగతి వరకు మంచిర్యాల లోని సీసీ కాలనీలో చదువుకుని మతి స్థిమితం సరిగా లేక గోపాలరావుపేట్ గ్రామంలోని ఇంటి వద్దే ఉంటున్నాడు. 14 నెలల క్రితం రాజశేఖర్ ఇంటి నుండి మంచిర్యాల వెళ్లి అక్కడ నుండి ట్రెయిన్ లో వెళ్లి అక్కడ ఇక్కడ తిరిగి రాజస్థాన్ రాష్ట్రానికి చేరుకోగా అక్కడ భరత్ పూర్ సమీపం లో అప్నా ఘర్ ఆశ్రమ నిర్వాహకులు చేర దీసి ఆశ్రమంలో ఉంచుకున్నారు. కుటుంబ సభ్యులు రాజశేఖర్ ఆచూకీ కోసం నెల రోజుల పాటు చుట్టుప్రక్కల వెతకగా ఎక్కడ ఆచూకీ దొరకలేదు. రాజశేఖర్ మతి స్థిమితం నుండి కోలుకొని పది రోజుల క్రింద తన వివరాల ఆశ్రమ నిర్వాహకులకు చెప్పడంతో వారు వివరాలు సేకరించి గోపలరావుపేట గ్రామ మాజీ సర్పంచ్ జనగామ అంజయ్య కు సమాచారం అందించారు. తను కుటుంబ సభ్యులకు తెలపడంతో తాము నిరుపేదలమని అంత దూరం వెళ్ళడానికి తమ దగ్గర దారి ఖర్చులకు కూడా డబ్బులు లేవని తెలపడంతో అంజయ్య మరియు గ్రామస్తులు రెండు రోజుల క్రితం విశాఖ ట్రస్ట్ చైర్మన్, చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కి విషయం తెలపడంతో వివేక్ వెంకటస్వామి వెంటనే స్పందించి ట్రస్ట్ కో ఆర్డినేటర్ కాడే సూర్యనారాయణ ద్వారా శనివారం రాజశేఖర్ కుటుంబ సభ్యులకు 10000 రూపాయలు అందజేశారు.

ఈ సందర్భంగా మానవతా హృదయంతో స్పందించి తమకు సహాయం చేసిన చెన్నూర్ ఎంఎల్ఏ వివేక్ వెంకటస్వామి కి కుటుంబ సభ్యులు,గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ అంజయ్య, ఓరెం చిరంజీవి, పొన్నవేని స్వామి, ఎండీ అప్షు, రాజేశం, శేఖర్ పాల్గొన్నారు.

## త్వరలో వందేభారత్ స్లీపర్ రైలు.. ప్రారంభమెప్పుడంటే?



వందే భారత్ స్లీపర్ రైలును ఈ ఏడాది డిసెంబర్ నాటికి ప్రారంభించాలని భారత రైల్వే శాఖ భావిస్తుంది. ఈ నేపథ్యంలో స్లీపర్ కోచ్‌లను తయారు చేస్తున్న భారత్ ఎర్త్‌మూవర్స్ లిమిటెడ్(బీఈఎంఎల్) బెంగళూరు ప్లాంటు నుంచి తొలి రైలు సెప్టెంబర్ 20 నాటికి డిస్పాచ్ అవుతుంది. ఆ తర్వాత 2 నెలల పాటు ట్రయల్ రన్ జరగనుందని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ(ఐసీఎఫ్) చెన్నై జనరల్ మేనేజర్ యూ.సుబ్బారావు చెప్పారు.

## క్రీడాకారిణికి మంత్రి నారా లోకేశ్ ఆర్థికసాయం

రాష్ట్రానికి చెందిన అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణి సాదియా అల్మాస్‌కు ఏపీ మంత్రి నారా లోకేశ్ ఆర్థిక సాయం చేశారు. ఫ్రైడ్ ఆఫ్ మంగళగిరి పేరిట [redacted] టీడీపీ నేతలు ఈ చెక్‌ను అందించారు. ఈ సందర్భంగా లోకేశ్‌కు సాదియా కుటుంబసభ్యులు కృతజ్ఞతలు [redacted] స్టీ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో స్వర్ణం సాధించింది.

# కల్లు... గొల్లు!

ణికిస్తున్న డ్రగ్ ఇది.. మామూలు మనుషులను కూడా సైకోలుగా మార్చే శక్తి దీనికుంది. ఇప్పుడు వందలాది కుటుంబాలకు శాపంగా మారింది

. మనుషులను నిద్రపుచ్చడానికి పనికి వచ్చే ఈ కల్తీకల్లు ఇప్పుడు ఎన్నో జీవితాలను నాశనం చేస్తోంది. కృత్రిమ కల్లు తయారు చేస్తూ అక్రమ వ్యాపారం నిర్వహిస్తున్న మాఫియాల పాపం ఇది. మోతాదుకు మించి కల్లులో కలపడం వల్ల ఆ కల్లుకు అలవాడు పడిన వారు పూర్తిగా బానిసలైపోతున్నారు. ఇటీవల జిల్లాలో జరిగిన ఘటనలే ఇందుకు సాక్ష్యం. వికారాబాద్, ఆగస్టు 24 : ప్రజల శారీరక శ్రమను తీర్చాల్సిన కల్లు కలుషితమై ప్రజల ప్రాణాలను హరిస్తోంది. అంతే కాకుండా శరీరంలోని అవయవాలను దెబ్బ తీస్తూ లోలోపల కోలుకోలేని విధంగా దెబ్బతీస్తోంది. కూలీనాలి చేసుకుని కుటుంబం వెళ్లదీసుకునే పేదలు ఆసుపత్రుల పాలయ్యేలా చేసి ఆర్థికంగా మరింత చితికిపోయేలా చేస్తోంది. ఇందుకు కల్లు వ్యాపారుల అత్యాశ ఒక కారణమైతే... మరోవైపు కాసులకు అలవాటు పడ్డ ఎక్సైజ్ శాఖ మరో కారణం. వికారాబాద్ మండల పరిధిలో గతంలో ఎర్రవల్లి, నారాయణపూర్, నవాబుపేట పరిధిలోని మమ్మదాన్‌పల్లి, చిట్టిగిద్ద తదితర గ్రామాల్లో కల్తీ కల్లు బారిన పడి ఎంతో ఆసుపత్రుల పాలయ్యారు. తాజాగా వికారాబాద్ మండలం పీరంపల్లి గ్రామంలో కల్తీ కల్లు తాగి పలువురు ఆసుపత్రుల పాలైన విషయం ఆ గ్రామస్తులను భయాందోళనకు గురి చేస్తోంది. కలుషిత కల్లు తాగి దుర్గయ్య అనే వ్యక్తి మృతి చెందగా, మరో నలుగురి కిడ్నీలపై తీవ్ర ప్రభావం చూపింది. అంతేకాకుండా ఎంతో మంది ఆసుపత్రుల పాలయ్యారు.

### కొన్నింటికే అనుమతులు...

వికారాబాద్ జిల్లా పరిధిలో టీఎఫ్‌టీలు 341 , టీసీఎస్‌లు 57 ఉండగా, 2246 మంది లైసెన్స్ హోల్డర్లు ఉన్నారు. కాగా, జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా కల్లు దుకాణాలు కొనసాగుతున్నాయి. ఒక గ్రామంలో ఒకటి లేదా రెండు కల్లు దుకాణాలకు అనుమతులు ఉండగా అనుమతులు లేకుండా మరికొన్ని కొనసాగుతున్నాయి. రాష్ట్రంలో పుట్టుక నుంచి చావు వరకు అనేక సందర్భాల్లో గ్రామీణ ప్రాంతాల్లో కల్లు భాగంగా మారింది. పేదల బలహీనతను ఆసరాగా చేసుకున్న కల్లు వ్యాపారులు తమ ఇష్టానుసారంగా కల్లు దుకాణాలు తెరిపిస్తున్నారు. విచ్చలవిడిగా కల్లు విక్రయాలు జరిగేలా చేస్తున్నారు. జిల్లాలో సుమారు 400 వరకు కల్లు దుకాణాలు అనుమతులు లేకుండానే కొనసాగుతున్నాయంటే ఎక్సైజ్ శాఖ పనితీరు ఏ విధంగా ఉందనేది స్పష్టమవుతోంది.

### కోట్ల వ్యాపారానికి.. ఎక్సైజ్ అధికారుల గులాంగిరి

జిల్లాలో కల్లు వ్యాపారం వ్యాపారులకు కాసులు కురిపిస్తోంది. అయితే టీఎఫ్‌టీ పరిధి అయినా, టీసీఎస్ పరిధి అయినా ఎక్కడ ఉండే కల్లు అక్కడే విక్రయించాలనేది నిబంధన. అయితే జిల్లాలో ఒక ప్రాంతంలోని కల్లును అక్కడే విక్రయించిన సందర్భాలు లేవు. కల్లు డిపోలు ఏర్పాటు చేసి ఆయా గ్రామాలకు రోడ్డుమార్గం ద్వారా కల్లు తరలిస్తున్నారు. మూడేళ్ల కిందట నవాబుపేట చిట్టిగిద్ద వద్ద ఉన్న డిపో నుంచి సరఫరా చేసిన కల్లు వల్లనే పరిసరాల్లోని పలు గ్రామాల ప్రజలు అవస్థలు పడ్డారు. తాజాగా పీరంపల్లిలో కల్తీ కల్లు తాగి 60 మంది వరకు అస్వస్థతకు గురైన సంఘటన తెలిసిందే. ఆ గ్రామంలో కల్లు వ్యాపారం చేసేందుకు అనుమతులు లేవు. అక్కడ విక్రయించే వ్యాపారి ఎక్కడో తయారు చేసుకుని వచ్చి గ్రామంలో కల్లు విక్రయిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గత కొన్నేళ్లుగా అక్కడ కల్లు విక్రయిస్తున్నా ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం ఆ వైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం.

### పీరంపల్లి ఘటనలో ఒకరు మృతి...

రాఖీ పండుగ రోజు ఇళ్లకు వచ్చే చుట్టాలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. సాయంత్రం సమయంలో సంతోషంతో ప్రజలు కల్లు తాగారు. రోజుమాదిరి కంటే ఎక్కువ కల్లు గ్రామంలోకి రాగా రోజూ కల్లు తాగే వారితో పాటు పండుగకు తమ ఇళ్లకు వచ్చిన అక్కా చెల్లెళ్లు, బంధువులు సైతం కల్లు తాగారు. పండుగ మరుసటి రోజు నుంచే ఒక్కొక్కరుగా ఆసుపత్రుల్లో చేరుతూ వచ్చారు. ఇప్పటి వరకు సుమారు 60 మంది వరకు ఆయా ఆసుపత్రుల్లో చికిత్స పొందుతుండగా, వారిలో దుర్గయ్య(57) అనే వ్యక్తి మూడు రోజుల కిందట మృతి చెందాడు. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న మరో నలుగురి కిడ్నీలపై ప్రభావం చూపినట్లుగా తెలుస్తోంది. మిగతా వారు ఇంకా ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

### కల్తీకాదంటున్న ఎక్సైజ్ అధికారులు...

ఇదిలా ఉంటే, ల్యాబ్ నుంచి ఇప్పటి వరకు ఎలాంటి నివేదికలు రాక ముందే కల్తీకల్లు కాదని ఎక్సైజ్ అధికారులు తేల్చేయడం చర్చనీయాంశంగా మారింది. అనుమతి లేకుండా కల్లు వ్యాపారం కొనసాగుతున్నదని, కల్లుకారణంగా ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోవడమే కాకుండా ఎంతో మంది ఆసుపత్రుల పాలయ్యారనేది పక్కన పెట్టేసి... సీజనల్ వ్యాధుల వల్లనే పీరంపల్లిలో పలువురు అస్వస్థతకు గురైనట్లుగా విలేకరుల సమావేశంలో అధికారులు ప్రకటించడం విమర్శలకు దారి తీస్తోంది. పీరంపల్లి గ్రామంలో ఐదు రోజులుగా వైద్య శిబిరం నిర్వహిస్తుండగా, గురువారం గ్రామంలో పర్యటించిన జిల్లా వైద్యాధికారి ముందు కల్తీకల్లు బారిన పడిన వారు కోలుకుంటున్నారని ప్రకటించి, ఆ తరువాత సీజనల్ వ్యాధులతో అని చెప్పడం కూడా ఎన్నో అనుమానాలకు తావిస్తోంది. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే విధంగా అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదనేది అంతుపట్టని పరిస్థితి నెలకొంది. పీరంపల్లిలో కల్లు తాగి పలువురు అస్వస్థతకు గురైన ఉదంతంలో సంబంధిత శాఖల అధికారుల తీరు పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### పర్యటించిన అధికారులు

ఇప్పటికే ఎంపీడీవో బృందం గ్రామంలో పర్యటించి నీటి పరీక్షలు చేసి గ్రామంలో తాగునీరు కలుషితం కాలేదని, తాగునీటి పరంగా ఏ సమస్య లేదని స్పష్టం చేసింది. ఒకవైపు గ్రామంలో ప్రజలు అస్వస్థతకు గురవడానికి నీటి సమస్య కారణం కాదని మండల పరిషత్ అధికారులు... మరో వైపు కల్తీ కల్లు కాదని ఎక్సైజ్ అధికారులు పేర్కొనడం గమనార్హం. నీరు కలుషితం కాకుండా, క ల్లు కల్తీ కాకుండా 60 మంది వరకు ఆసుపత్రుల పాలవడానికి దారితీసిన కారణాలపై జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించకపోవడం గమనార్హం.

# ఫార్మాసిటీ రద్దుపై చిత్తశుద్ధి కరువు

యాచారం ఆగస్టు 24: యాచారం, కందుకూరు మండలాల పరిధిలో ఏర్పాటు చేస్తామన్న ఫార్మాసిటీని ప్రభుత్వం వెంటనే రద్దుచేయాలని రైతులు కోరుతున్నారు. కాలుష్యరహిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలంటున్నారు. కందుకూరు మండలం బేగరికంచలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు తాము వ్యతిరేకం కాదంటున్నారు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వం ఫార్మాసిటీ రద్దుపై ఎందుకు ప్రకటన చేయడం లేదని ప్రశ్నిస్తున్నారు. ఫార్మాసిటీ రద్దయినట్టా? లేదా? అని మేడిపల్లి, నానక్‌నగర్, తాటిపర్తి, కుర్మిద్ద, పిల్లిపల్లి, గొల్లగూడ గ్రామాల రైతులు చర్చించుకుంటున్నారు. కాలుష్య రహిత కంపెనీలు ఏర్పాటుకు తాము సహకరిస్తామంటున్నారు. 4వేల ఎకరాల్లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ హబ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. ఫార్మాసిటీని రద్దు చేసి 9ఏళ్లుగా నిషేధిత జాబితాలో ఉన్న భూములపై నిషేధాన్ని ఎత్తివేయాలని కోరుతున్నారు. కొత్తగా భూసేకరణ చేపట్టకుండా ముఖ్యమంత్రి టీఎసఐఐసీ అధికారులను ఆదేశించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. పార్మాసిటీకి యాచారం మండలంలో 4వేల ఎకరాల పట్టాభూములు, 4వేల ఎకరాల అస్సైన్డ్ భూములను సేకరించారు. నానక్‌నగర్ మేడిపల్లిల మధ్య మట్టి రోడ్డు వేశారు. ప్రభుత్వం వచ్చేందుకు 4నెలల ముందే రోడ్డు నిర్మాణ పనులు నిలిపేశారు. ఫార్మాసిటీ కోసం ఎక్కువ భూసేకరణ యాచారం మండలంలో చేశారు. 8వేల ఎకరాల భూములు తీసుకున్నారు. 4వేల ఎకరాల అస్సైన్డ్ భూమి తీసుకోవడంతో వందలాది మంది రైతులు గుంట భూమి లేకుండా పోయింది. భూములు పోయినా ప్రభుత్వం ఏదో ఒక ఉపాధి కల్పిస్తుందని భావించిన రైతుల ఆశలు వమ్మయ్యాయి. కందుకూరు మండలంలో కేవలం 3వేల ఎకరాలే సేకరించారు. అయితే పరిశ్రమలు, సంస్థలన్నీ అక్కడకే తరలిస్తున్నారని మండల వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుర్మిద్ద. తాటిపర్తి, నానక్‌నగర్ గ్రామాల్లో కాలుష్యరహిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం 'నిమ్జ్' హోదా పొందిన ఫార్మాసిటీ రద్దు కాదని, ఎట్టి పరిస్థితుల్లో ఇక్కడ ఫార్మాకంపెనీలుర్పాటవవుతాయని బీఆర్ఎస్ నాయకులు అంటున్నారు. మన్ముందు తమ పార్టీ ప్రభుత్వం వస్తే ఫార్మాసిటీ ఏర్పాటు ఖాయమని చెబుతున్నారు. ఫార్మాసిటీని రద్దుచేసే అధికారం రాష్ట్రానికి లేదని, ఇది కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో కంపెనీలు ఏర్పాటవుతాయని అంటున్నారు. ఇది అధికారులకు తెలుసని, మిగిలిన భూసేకరణ కూడా చేస్తారని ధీమా వ్యక్తం చేస్తున్నారు. పట్టాభూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలి. పట్టాభూములు అమ్ముకునేలా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి. భూమి వివరాల్లో టీజీఐఐసీకి బదులు రైతుల పేర్లను నమోదు చేసేలా ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించాలి. కొత్తగా భూసేకరణ చేపటొట్టుద్దు. ఫార్మాసిటీ కోసం గత ప్రభుత్వం పేదల భూములను తీసుకొని వీధిన పడేసింది. ఈ ప్రాంతంలో ఫార్మాసిటి రద్దు చేయాలి. ఫార్మాసిటి రద్దు చేసి కాలుష్యం లేని ఐటీ కంపెనీలతో పాటు స్కిల్ యునివర్సిటీ. హెల్త్ టూరిజం హబ్‌ల ఏర్పాటుకు తమకభ్యంతరంలేదు. నిషేదిత జాబితాలో ఉన్న పట్టాభూములపై రైతులకు అన్ని హక్కులు కల్పించాలి. కొత్తగా భూసేకరణ చేయకపోగా సెంటు భూమి లేని నిరుపేదలకు భూములు పంచి ఆదుకోవాలి.

## షాకింగ్ డెసిషన్ తీసుకున్న శిఖర్ ధావన్.. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు

టీమిండియా వెటరన్ ఓపెనర్ శిఖర్ ధావన్ కొంత కాలంగా అంతర్జాతీయ క్రికెట్‌లో కనిపించడమే మానేశాడు. కేవలం ఐపీఎల్‌లో మాత్రమే కనిపించి సందడి చేస్తున్నాడు. అయితే ఈ రోజు ఉదయం గబ్బర్ ఓ వీడియో విడుదల చేస్తూ తన సోషల్ మీడియా ద్వారా రిటైర్మెంట్ ప్రకటించాడు. అంతర్జాతీయ క్రికెట్‌తో పాటు దేశవాళీ క్రికెట్‌కు వీడ్కోలు పలుకుతున్నట్లు తెలిపాడు. 12 ఏళ్ల తన సుదీర్ఘ కెరీర్‌కు అండగా నిలిచిన భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ), ఢిల్లీ అండ్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్(డీడీసీఏ)లకు శిఖర్ ధావన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపాడు.గత కొంతకాలంగా టీమిండియాకి దూరంగా ఉంటున్న 38 ఏళ్ల ధావన్ ఇంటర్నేషనల్ క్రికెట్‌కి దూరమవుతున్నప్పటికీ ఐపీఎల్‌లో కొనసాగుతానని పేర్కొన్నాడు. చివరిగా శిఖర్.. 2022, డిసెంబరులో బంగ్లాదేశ్‌తో జరిగిన వన్డేలో భారత్ తరఫున ఆడాడు.శిఖర్ ధావన్ సుదీర్ఘ కెరీర్‌లో ధావన్ 269 మ్యాచ్‌లాడి 24 సెంచరీలు, 44 అర్ధ సెంచరీలు నమోదు చేశాడు. మరీ ముఖ్యంగా వన్డేల్లో భారత బ్యాటింగ్ దిగ్గజాల్లో ఒకడిగా నిలుస్తూ అన్ని ఫార్మాట్లలో కలిపి 10,867 పరుగులు చేశాడు. అదే విధంగా 68 టీ 20లు ఆడిన శిఖర్ 1759 పరుగులు చేసాడు. 34 టెస్టులు ఆడి 2315 పరుగులు చేసిన శిఖర్ ఇక అన్ని రకాల క్రికెట్ ఫార్మాట్లకు గుడ్ బై చెప్పారు. టీమిండియా తరఫున 2010లో ఎంట్రీ ఇచ్చాడు. విశాఖటపట్నం వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే మ్యాచులో బరిలోకి దిగాడు. ధావన్ తన కెరీర్‌లో ఎక్కువగా ఓపెనింగ్ స్థానంలోనే బరిలోకి దిగాడు. 2011లో వెస్టిండీస్‌తో జరిగిన టీ20తో పొట్టి ఫార్మాట్‌లో కూడా అరంగేట్రం చేశాడు. ఇక సుదీర్ఘ ఫార్మాట్‌లో 2013లో ఎంట్రీ ఇచ్చాడు. ధావన్ తన కెరీర్‌లో వన్డే, టెస్టు ఎంట్రీలు ఆస్ట్రేలియాతో మ్యాచులోనే ఇవ్వడం గమనార్హం. తన రిటైర్మెంట్ ప్రయాణంలో తనకు ఎంతో మంది.. సహాయం చేశారని%ౌ%వారి వల్ల ఈ స్థాయికి వచ్చానని శిఖర్ ధావన్ తెలిపారు. దేశం తరఫున ఆడినందుకు చాలా గర్వంగా ఉందని పేర్కొన్నారు. ఇక తనకు భవిష్యత్ అవకాశాల పైన నమ్మకం లేకనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ధావన్ ఆడిన చివరి టీ20 ఇన్నింగ్స్‌ల్లో 52, 52, 46, 40 పరుగులు చేశాడు. కానీ టీమిండియా మేనేజ్‌మెంట్ స్లో స్ట్రైక్ రేట్‌ను చూపిస్తూ టీమ్ నుంచి తప్పించింది. ఐసీసీ టోర్నమెంట్లలో భారత్ తరఫున అత్యుత్తమ ఆటగాడిగా ధావన్ నిలిచాడు. 2015 ప్రపంచకప్‌లో ఎనిమిది మ్యాచ్‌ల్లో 51.5 సగటుతో 412 పరుగులు చేసి టీమిండియా తరఫున టాప్ స్కోరర్ గా నిలిచాడు.

# పదవుల కసరత్తు కొలిక్కి!

ఉమ్మడి సమావేశంతోపాటు.. పార్టీ పెద్దలు నలుగురూ.. రాష్ట్ర నాయకులు ముగ్గురితో విడివిడిగా కూడా మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నట్లు సమాచారం విస్తృత చర్చలు జరిగినా తుది నిర్ణయానికి రాలేదని. తెలిసింది. పీసీసీ అధ్యక్షుడిగా క్రియాశీలకంగా ఉండే వ్యక్తిని నియమించాలన్న అభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం. అనంతరం రాత్రి మరోసారి కేసీ వేణుగోపాల్, ఖర్గేలతో ఈ ముగ్గురు నాయకులు వేర్వేరుగా భేటీ అయ్యారు. పీసీసీ అధ్యక్ష పదవి నిర్ణయాన్ని బట్టి. మంత్రివర్గ విస్తరణలో సామాజిక కూర్పు ఆధారపడి ఉంటుందని సమాచారం. రెండు మూడు రోజుల్లో పీసీసీ అధ్యక్షుడి ఎంపిక. వెంటనే మంత్రి పదవులకు పేర్లు ఖరారు కావొచ్చని తెలుస్తోంది. జులై నెలలోనే ఈ పదవుల కసరత్తు జరిగినా... అషాడమాసం కారణంగా ఆగింది. రాష్ట్రంలో గత ఏడాది డిసెంబరు 7న కొలువుదీరిన మంత్రివర్గంలో 12 మందికే పదవులివ్వగా.. మరో ఆరుగురికి చోటు కల్పించే అవకాశం ఉంది. ఆశావహుల నుంచి ఒత్తిడి. పెరుగుతున్న నేపథ్యంలో సామాజికవర్గాల మధ్య సమతౌల్యం పాటిస్తూ ఒకేసారి పీసీసీ అధ్యక్ష నియామకం, మంత్రివర్గ విస్తరణ పూర్తిచేయాలని పార్టీ అధిష్టానం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఎస్సీ, బీసీలకే ప్రాధాన్యం

# గంజాయిపై ఉక్కుపాదం

స్టేషన్‌కు వచ్చే బాధితులతో మంచిగా మాట్లాడాలని, వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. దొంగతనాలు చేసే వారిపై నిఘా ఉంచాలని, ఈ తరహా నేరాలకు పాల్పడేవారి కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. రాత్రి గస్తీని ముమ్మరం చేసి అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకోవాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలు, నేరాలు అధికంగా జరిగే ప్రాంతాల్లో విజిబుల్ పోలీసింగ్ విధానాన్ని అమలు చేయాలన్నారు. మహిళలపై నేరాలు జరగకుండా, వారి సంరక్షణ కోసం సచివాలయాల్లో పనిచేసే మహిళా పోలీసుల నుంచి కొంతమేర సమాచారం రాబట్టాలన్నారు. జిల్లాలో సైబర్ నేరాలు అధికంగా నమోదవుతున్నాయని, వీటి బారిన పడకుండా ప్రజలకు కనీస అవగాహన కల్పించేందుకు అధికారులు చొరవ చూపాలన్నారు. ఇప్పటికే ఆయా పోలీస్ స్టేషన్లలో నమోదైన సెర్ నేరాలకు సంబంధించిన కేసులను త్వరగా పరిష్కరించాలన్నారు. ఇందుకోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేస్తున్నామని, అవసరమైన మేరకు ఫారిన్‌సిక్స్ టూల్స్‌ను కొనుగోలు చేస్తామన్నారు. ఈ టూల్స్‌ను వినియోగించే అంశంపై అధికారులకు త్వరలో శిక్షణ ఇస్తామని ఎస్పీ తెలిపారు. సబ్ డివిజన్ స్థాయిలో ఒక కమిటీని ఏర్పాటు చేసి సైబర్ నేరాల అదుపునకు, కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. చవితి ఉత్సవాలు ప్రశాంతంగా జరగాలి వచ్చే నెలలో వినాయక చవితి వేడుకలు ప్రశాంతంగా జరగాలని, విగ్రహాల ఏర్పాటుపై కమిటీ సభ్యులతో మాట్లాడి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని ఎస్పీ పోలీసు అధికారులకు సూచించారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యాపార సముదాయాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. నిఘా పటిష్టంగా ఉంటే, దొంగ తనాలకు పాల్పడేవారిని త్వరగా గుర్తించే అవకాశం ఉంటుందన్నారు. రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించి వాహనాల వేగ నియంత్రణకు స్టాప్ బోర్డులు, హెచ్చరిక బోర్డులు, బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆర్అండ్‌బీ అధికారులతో మాట్లాడి ఈ అంశంపై అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లావ్యాప్తంగా కోడిపందేలు, పేకాట శిబిరాలపై నిఘా ఉంచడంతో పాటు క్రికెట్ బెట్టింగ్‌లు నిర్వహించే బుకీలను గుర్తించి అదుపులోకి తీసుకోవాలని ఎస్పీ సూచించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి కదలికలపైనా నిరంతర నిఘా ఉండాలని పేర్కొన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నాలు చేస్తున్న వారిని గుర్తించి అదుపులోకి తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఏఆర్ ఏఎస్పీ ఎస్‌వీడీ ప్రసాద్, డీఎస్పీలు అబ్దుల్‌సుబాన్, పి.మురళీధర్, సీహెచ్ శ్రీనివాసరావు, ఎస్‌బీ సీఐ రంగనాథ్, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# వచ్చేస్తున్నది.. దేశపు తొలి వందేభారత్ స్లీపర్ పట్టాలెక్కేది

వందేభారత్ సిరీస్‌లో రైళ్లు ఇప్పటికే సూపర్ సక్సెస్ అయ్యాయి. ఈ క్రమంలోనూ మూడో విడతలో స్లీపర్ కోచ్‌లతో కూడిన రైలు పట్టాలెక్కేందుకు సర్వం సిద్ధమైంది. 2019లో తొలిసారి వందేభారత్ చైర్ కార్ ట్రైన్‌ను ప్రారంభించారు. అనంతరం గుజరాత్‌లో వందే మెట్రో కూడా సిద్ధమవుతున్నది. ఈ క్రమంలో ఇప్పుడు స్లీపర్ కోచ్‌లపై రైల్వే శాఖ దృష్టిసారించింది. కోచ్‌లను భారత్ ఎర్త్‌మూవర్స్ లిమిటెడ్ (బీఈఎంఎల్) బెంగళూరు ప్లాంటులో తయారు చేస్తున్నారు. తొలి రైలు అక్కడి నుంచి సెప్టెంబర్ 20 నాటికి డిస్పాచ్ అవుతుందని భావిస్తున్నట్టు ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ చెన్నై జనరల్ మేనేజర్ యూ సుబ్బారావు మనీకంట్రోల్‌కు చెప్పారు. ప్రస్తుతం ఇంటిగ్రేషన్ వర్క్‌ను బీఈఎంఎల్ చేస్తున్నది. కోచ్‌లు ఐసీఎఫ్‌కు రాగానే రేక్ ఫార్మేషన్, తుది పరీక్షలు, కమిషనింగ్ వంటివాటిపై దృష్టిపెడతామని సుబ్బారావు తెలిపారు. అందుకు ఎంతలేదన్నా 15 నుంచి 20 రోజులు పడుతుందని చెప్పారు. తదుపరి మెయిన్‌లైన్‌లో పరీక్ష ఉంటుందని తెలిపారు. ఇందులో ఆసిలేషన్ ట్రయల్స్‌కు నెల లేదా రెండు నెలలు పట్టవచ్చని చెప్పారు. ఈ పరీక్షను లక్నోకు చెందిన రైల్వే డిజైన్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ పర్యవేక్షణలో నిర్వహిస్తామన్నారు. హైస్పీడ్ టెస్టింగ్ కోసం వాయవ్య రైల్వే జోన్‌లో ట్రయల్ రన్స్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. యూరప్‌లో నైట్‌జెట్ స్లీపర్ ట్రైన్స్ తరహాలో వందేభారత్ స్లీపర్ రైళ్లలో ప్రపంచ స్థాయి ప్రయాణ అనుభవాలను భారత రైల్వే అందించనున్నది. 'రాత్రిపూట రైళ్లలో లైట్లన్నీ ఆర్పివేసిన తర్వాత ప్రయాణికులు వాష్‌రూమ్‌కు వెళ్లాల్సి వస్తే.. ఇబ్బంది లేకుండా ఫ్లోర్‌పై ఎల్‌ఈడీ బల్బులు ఉంటాయి. రైలు అటెండెంట్స్‌కు కూడా ప్రత్యేకంగా బెర్తులు ఉంటాయి' అని తెలుస్తున్నది. పదహారు వందేభారత్ స్లీపర్ ట్రైన్ సెట్లలోని పది డిజైన్, తయారీకి 2023, మే నెలలో చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ బీఈఎంఎల్‌కు ఆర్డర్ ఇచ్చింది. వీటి గరిష్ఠ ఆపరేషనల్ వేగం గంటకు 160 కిలోమీటర్లు. 'ఇది మొట్టమొదటి వందేభారత్ స్లీపర్ ట్రైన్. దీనికి ఇంకొంత సమయం పడుతుంది. యూరోపియన్ ప్రమాణాలకు అనుగుణంగా దీనిని తయారు చేస్తున్నాం. అన్ని రకాల పరీక్షలు, ట్రయల్ రన్స్ పూర్తి చేసుకుని 2024 డిసెంబర్‌కల్లా ఇది ప్రయాణికులకు అందుబాటులోకి వస్తుంది' అని యూ సుబ్బారావు తెలిపారు. 16 కోచ్‌లు ఉండే వందేభారత్ స్లీపర్ ట్రైన్‌లో 823 బెర్తులు ఉంటాయి. వీటిలోనే 11 3ఏసీ కోచ్‌లు (611 బెర్తులు), 2ఏసీ కోచ్‌లు నాలుగు (188 బెర్తులు), ఒక 1ఏసీ కోచ్ (24 బెర్తులు) ఉంటాయి. ప్రతి స్లీపర్ బెర్తుకు రీడింగ్ లైట్స్, చార్జింగ్ సాకెట్లు, మొబైల్, మ్యాగజైన్ హోల్డర్, స్నాక్ టేబుల్ ఉంటాయి. కవచ్ రక్షణ వ్యవస్థను కూడా ఈ ట్రైన్ కలిగి ఉంటుంది.

# క్రీడాకారిణికి మంత్రి నారా లోకేశ్ ఆర్థికసాయం

రాష్ట్రానికి చెందిన అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణి సాదియా అల్మాస్‌కు ఏపీ మంత్రి నారా లోకేశ్ ఆర్థిక సాయం చేశారు. ప్రైడ్ ఆఫ్ మంగళగిరి పేరిట సాదియకు లోకేశ్ రూ.3లక్షల సాయం అందించారు. టీడీపీ నేతలు ఈ చెక్‌ను అందించారు. ఈ సందర్భంగా లోకేశ్‌కు సాదియా కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. సాదియా గతంలో ఏషియన్ యూనివర్సిటీ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో స్వర్ణం సాధించింది.

Edited, Printed Published & Owned by **KUKKLA RAJU**, Printed at: **VARNITHA PRINTING PRESS**, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: **KUKKLA RAJU**. **RNI NO TELTEL/2022/82307** Cell: 9032191112 **Email:** telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net